# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 4 సంచిక - 08 కృష్ణా/విజయవాడ ఆగష్టు - 2023 పేజీలు - 36 రూ.20.00


LET's
UNITE
FOR
JUSTICE




LET's
UNITE
FOR
WOMEN's
RESPECT


## మణిపూర్‌లో హింసను ఆపాలి

# శాంతిని నెలకొల్పాలి


# రాష్ట్ర ప్రాతినిధ్యాలు


ట్రైబల్ వెల్ఫేర్ స్టేట్ డైరక్టర్‌కు ప్రాతినిధ్యం


ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి ప్రాతినిధ్యం


జెడి (సర్వీసెస్)కు ప్రాతినిధ్యం


జీతాల సమస్యలపై పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి ప్రాతినిధ్యం


జెడి (సర్వీసెస్)కు జీతాల సమస్యలపై ప్రాతినిధ్యం



యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు



యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గంలో మాట్లాడుతున్న కె.ఎస్.ఎస్.ప్రసాద్


సమావేశంలో పాల్గొన్న కార్యవర్గ సభ్యులు



మహిళా శిక్షణా తరగతులు



రాష్ట్ర ఆడిట్ కమిటీ సమావేశం

ఐక్యఉపాధ్యాయ
విద్యా విషయక మాసపత్రిక

సంపాదక వర్గం
ఎన్.కుమార్ రాజా
ప్రధాన సంపాదకులు
సంపాదకవర్గ సభ్యులు
కె.ఎస్.ఎస్.ప్రసాద్
నక్కా వెంకటేశ్వర్లు
ఐ.ప్రసాదరావు
ఎం.జోగిరాజు
ఎం.లలితశ్రీ

ఈ సంచికలో...

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ... - 04
రాష్ట్రపతి ఉత్తర్వులు - 2023 డ్రాఫ్ట్ ... - 05
ఉమ్మడి సర్వీస్ రూల్స్ పమస్యలకు ... - 07
ఉపాధ్యాయుడు మనో విజ్ఞాన శాస్త్రానికి - 08
తరగతి గదిలో సాంకేతిక వినియోగం... - 09
ఉమ్మడి పాఠస్మృతి - పూర్వ పరాలు - 11
యుటియఫ్ ప్రాతినిధ్యాలు - 13
ప్రశ్నోత్తరాలు - 15
పిల్లల గురించి... - 16
స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందేదెన్నడూ - 17
ఉద్యమ వార్తలు - 20
ప్రభుత్వ ఉత్తర్వులు - 30

5 సం॥ చందా : ₹ 850-00
2 సం॥ చందా : ₹ 375-00
సం॥ చందా : ₹ 200-00

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBIN0534641

ఐక్యఉపాధ్యాయ
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com

# జీతాల చెల్లింపులో జాప్యం తగదు...

ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి అయ్యి వేలాది ఉపాధ్యాయులు జూన్ 12న నూతన పాఠశాలలో చేరారు. జూన్ 25 నాటికి పదోన్నతులు పూర్తి అయి వందలాదిమంది ఉపాధ్యాయులు పదోన్నతి పోస్టులలో చేరారు. నూతన పాఠశాలల్లో చేరిన ఉపాధ్యాయులు వేలాదిమందికి ఆగష్టు నెల ప్రారంభమైనా జూన్, జూలై నెలల జీతాల చెల్లింపు జరుగలేదు.

రాష్ట్రంలో బదిలీల సందర్భంగా జరిగిన రేషనలైజేషన్ ప్రక్రియలో 137కంటే తక్కువ విద్యార్థులున్న 378 హైస్కూళ్ళలో గ్రేడ్-2 హెడ్‌మాస్టర్, పిఇటి పోస్టులను రద్దుచేసి వాటిని వేరు వేరు ప్రాంతాలకు తరలించారు. అప్‌గ్రేడ్ చేసిన సుమారు 419 హైస్కూళ్ళకు గ్రేడ్-2 హెడ్‌మాస్టర్ పోస్టులు స్కూలు అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) పోస్టులు మంజూరు చేసారు. ప్లస్ టూ హైస్కూళ్ళలో 1746మంది పిజిటిలను నియమించారు. మరికొన్ని హైస్కూళ్ళకు నూతన పోస్టులు మంజూరు చేసారు. అప్‌గ్రేడెడ్ హైస్కూళ్ళకూ నూతన పోస్టులు మంజూరు చేసారు. ఈ నూతన పోస్టులు మంజూరు చేసిన హైస్కూళ్ళకు కేడర్ స్ట్రెంత్ నిర్ధారణలో తీవ్ర జాప్యం ఏర్పడింది.

ఇటీవల ఎంఇఓ పోస్టులు కొన్ని భర్తీ చేసినా ఇంకా 162 మండలాలకు ఎంఇఓలు లేరు. కొత్తగా నియమించిన ఎంఇఓ-2 డ్రాయింగ్ పవర్స్ ఇవ్వలేదు. కొన్ని చోట్ల ప్రక్క మండలాల ఎంఇఓలకు ఇటీవలీ డ్రాయింగ్ పవర్ ఇచ్చారు.

ఇలా అనేక కారణాలతో విద్యాశాఖ అధికారుల మధ్య సమన్వయ లోపంతో వేలాది మంది ఉపాధ్యాయులకు గడిచిన రెండు నెలలుగా జీతాలు అందలేదు. జూన్, జూలై నెలల జీతాల చెల్లింపుకు నేటికీ బిల్లులు సమర్పించే అవకాశం లేకుండాపోయింది. యుద్ధప్రాతిపదికన బదిలీలు, పదోన్నతులు తక్కువ సమయంలో నిర్వహించామంటున్న ప్రభుత్వం నూతన పోస్టులలో నూతన అప్‌గ్రేడెడ్ పాఠశాలల్లో చేరిన ఉపాధ్యాయుల జీతాల చెల్లింపులో మాత్రం విఫలం చెందింది. విద్యాశాఖ అనుసరిస్తున్న ఆలసత్వం వలన ఉపాధ్యాయులు నేటికీ జీతాలు పొందలేని స్థితికి నెట్టబడ్డారు. బదిలీ ఉత్తర్వులకు ఆర్థిక శాఖ ఆమోదం లేనందున కేడర్ స్ట్రెంత్ వివరాలు అప్‌డేట్ చేసినప్పటికీ బిల్లులు సమర్పించే అవకాశం లేకుండా పోయింది. బదిలీలకు ఆర్థిక శాఖ ఆమోదం తెలిపినట్లు తాజా సమాచారం. అయితే ప్రక్రియ పూర్తికావడానికి మరో వారం రోజులు కనీసం పట్టవచ్చు.

నూతన పాఠశాలల్లో చేరిన ఉపాధ్యాయులు ఒకవైపు ఆర్థిక ఇబ్బందులతో సతమవు తూనే మరొవైపు పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన అన్ని కార్యక్రమాలు పాఠశాలల్లో అమలు చేస్తున్నారు. జెవికె కిట్స్ పంపిణీ, ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్, యాప్స్ నిర్వహణ, ఐఎఫ్‌పి శిక్షణ, ఫార్మేటివ్ ఎసెస్‌మెంట్‌కు విద్యార్థులను సన్నద్ధం చేయడం వంటి పలు పాఠశాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ పాఠశాల విద్యాశాఖ ఉపాధ్యాయులపై పని భారాన్ని పెంచుతూ ప్రజల దృష్టిలో పలుచన చేసే అనుచిత వైఖరిని ప్రదర్శిస్తున్నది.

నెల రోజుల పాటు ప్రభుత్వ విధులు నిర్వహించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒకటవ తేదీన జీతాలు చెల్లించడం ప్రభుత్వాల బాధ్యత. పాఠశాల విద్యాశాఖ ఆలసత్వం, నిర్లక్ష్యం వలన వేలాదిమంది ఉపాధ్యాయులు తమ ఆర్థిక ఇబ్బందులకు అప్పులు బాట పట్టవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. బ్యాంకు ఋణాల చెల్లింపులు కట్టలేక ఆందోళనకు గురి అవుతున్నారు. చిన్న చిన్న తప్పులకే ఉపాధ్యాయుకు ఛార్జి మెమోలు, సస్పెన్స్‌లు ఇచ్చే విద్యాశాఖ ఉన్నతాధికారులు, జిల్లా విద్యాశాఖాధికారులు ఉపాధ్యాయుల జీతాల చెల్లింపులో జరుగుతున్న జాప్యానికి సమాధానం చెప్పాలి. బాధ్యత వహించాలి.

ప్రభుత్వం ఉపాధ్యాయుల ఆవేదన అర్థం చేసుకుని తక్షణ పరిష్కారం కోసం చొరవ చూపాలి. ఉపాధ్యాయుల జీతాలు చెల్లింపుకు చర్యలు చేపట్టాలి.

PRINTED AND PUBLISHED BY **POKKIREDDI BABU REDDY**, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. **EDITOR : N. KUMAR RAJA**

ఆగష్టు 10న యుటియఫ్, ఎస్‌టిఎఫ్ఐ ఆగష్టు 12 ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా...

# ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు పునరంకితమవుదాం

యుటియఫ్ ఆవిర్భావమే ఒక చారిత్రక అవసరం. విద్యారంగాన్ని సమైక్యపరిచి అన్ని ప్రాంతాల, అన్ని మేనేజిమెంట్ల, అన్ని కేడర్ల సమైక్య సంఘంగా 1974 ఆగష్టు 10న ఏర్పడిన సంస్థ యుటియఫ్.

అమరజీవి చెన్నుపాటి ఆశయాలబాటలో అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ తన లక్ష్యాలుగా, హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా అవినీతికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేయడం తన విధానంగా, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు కృషి చేస్తోంది.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి స్వతంత్రంగా, ఐక్య కార్యా చరణలో కీలకపాత్ర పోషిస్తూ ఉద్యమాల సారధిగా అందరి హృదయాల్లో శాశ్వత స్థానం పొందింది. నవ్యాంధ్రప్రదేశ్‌లో 1 లక్ష సభ్యత్వంతో పెద్ద సంఘంగా ఉంటూ 13 జిల్లాలకు ప్రాతినిధ్యం కలిగిన ఆరుగురు ఎమ్మెల్సీలను గెలిపించుకున్న చరిత్ర యుటియఫ్‌ది.




రీగ్రూపింగ్ స్కేల్సు సాధన, పే స్కేల్సు పెంపుదల, ఎయిడెడ్ టీచర్లకు డైరక్ట్ పేమెంట్, మున్సిపల్ టీచర్లకు జీతాల అక్కౌంట్ ఏర్పాటు నుండి 010 సాధన వరకు, ఉపాధ్యాయుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే కౌన్సిలింగ్ జిఓలు సాధనతోపాటు, అప్రంటీస్ నోషనల్ ఇంక్రి మెంట్ల సాధన, అప్రంటీస్ విధానం రద్దు వరకు, పండిట్, పిఇటి పోస్టులు అప్‌గ్రేడేషన్ లోను స్వతంత్రం గాను, సమైక్యం గాను అగ్రభాగాన నిలిచి పోరాడిన సంస్థ యుటియఫ్.

ఐక్య ఉద్యమాల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల హక్కుల సాధనకు కృషి చేస్తున్నది.

ఏపి మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల సమస్యలతోపాటు, గురుకులాల ఉపాధ్యాయులు, కాంట్రాక్టు లెక్చరర్స్, కెజిబివి టీచర్లు, గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లోని సిఆర్‌టిల సమస్యలు, కళాశాలల అధ్యాపకులు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఆయా సంఘాలకు సహకారం అందిస్తూ వారి పోరాటాల్లో పాల్గొంటున్న సంస్థ యుటియఫ్.

పాఠశాల విద్యా సంస్కరణలలో భాగంగా రాష్ట్రంలో ఆరంచల నూతన పాఠశాల వ్యవస్థ వచ్చింది. దీనితో ప్రాథమిక పాఠశాలలు మూత పడనున్నాయి. పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెట్టడంతో తెలుగు మీడియం కనుమరుగు కాబోతున్నాయి.

ఈ విధానాలన్నీ ప్రభుత్వ విద్యారంగాన్ని పరోక్షంగా దెబ్బతీసేవే. చివరకు కార్పొరేట్ విద్యే దిక్కు అనిపించేలా ప్రభుత్వ చర్యలు వున్నవి.

విద్యా కార్పొరేటీకరణ, కాషాయీకరణకు వ్యతిరేకంగా ఉపాధ్యాయుల్ని చైతన్యపరచి సమీకరించాలి. ప్రజలతో కలిసి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడం మన కర్తవ్యంగా కదలాలి.

2024 ఆగష్టు నాటికి 50 వసంతాలు పూర్తిచేసుకుని స్వర్ణోత్సవాలు జరుపుకోనున్న సందర్భంలో ప్రతి ఒక్కరూ తమ పాఠశాలలను ఆదర్శ పాఠశాలగా మారుద్దాం - ప్రతి విద్యార్థికి నాణ్యమైన చదువు అందించి ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు పునరంకితమవుదాం.

### ఎస్‌టిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ఉపాధ్యాయ ఉద్యమాన్ని అఖిలభారత స్థాయికి తీసుకెళ్ళాలి అనే ఆశయంతో యుటియఫ్ ఇతర రాష్ట్రాల ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి ఎస్‌టిఎఫ్ఐని స్థాపించడంలో కీలకపాత్ర పోషించింది. 1997లో చెన్నైలో అన్ని రాష్ట్రాల ప్రతినిధులు సమావేశమై కో- ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ స్కూల్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ (సిసిఎస్‌టిఓ) గా ఏర్పడింది. అనంతరం 2000 ఆగష్టు 12న కలకత్తాలో సమావేశమై ఎస్‌టిఎఫ్ఐగా ఆవిర్భవించింది.

విద్యకు బడ్జెట్ పెంచాలని, సిపిఎస్‌ను వ్యతిరేకిస్తూ పిఎఫ్ఆర్‌డిఏ బిల్లు విరమించు కోవాలని, సమ్మె హక్కు కోసం జరిగిన పోరాటాల్లో అగ్రగామిగా పాల్గొంది.

దేశవ్యాపితంగా విద్యారంగంలో వస్తున్న మార్పులు చర్చించి ప్రభుత్వ రంగంలోనే విద్య ఉండాలని, కార్పొరేటీకరణ, కాషాయీ కరణకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తోంది.

ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్, నూతన విద్యా విధానం - 2020 రద్దు కోరుతూ ర్యాలీలు, సదస్సులు దేశ వ్యాప్తంగా నిర్వహించాలని ఎస్‌టిఎఫ్ఐ పిలుపునిచ్చింది. ఈ కర్తవ్యాన్ని యుటియఫ్‌గా మనం నెరవేర్చాలి. అన్ని శాఖలు మండల, పట్టణ, జిల్లా కేంద్రాలలో ఎస్‌టిఎఫ్ఐ పతాకావిష్కరణలు, ర్యాలీలు నిర్వహించాలి.

# రాష్ట్రపతి ఉత్తర్వులు -2023 డ్రాఫ్ట్ ప్రతిపాదనలు

కె.ఎస్.ఎస్.ప్రసాద్
రాష్ట్ర ప్రధానకార్యదర్శి
యుటియఫ్

రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఉద్యోగుల నియామకాలు, బదిలీలు కొరకు లోకల్ క్యాడర్‌ను ఆర్గనైజేషన్ చేస్తూ కొత్త జోనల్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. దీనికి అనుగుణంగా ప్రస్తుతం అమలులో వున్న రాష్ట్రపతి ఉత్తర్వులు -1975కు తగిన సవరణలు చేసేందుకు వీలుగా ఒక డ్రాఫ్ట్ రూపొందించి జాయింట్ స్టాఫ్ సంఘాల ప్రతిపాదించారు. ఉద్యోగ సంఘాల సూచనల మేరకు సవరించిన డ్రాఫ్ట్ ప్రతిపాదన లను ఉద్యోగులకు పంపి అభ్యంతరాలు కోరడం జరుగుతుంది. కనుక ఈ ప్రతిపాదనలు ప్రతి ఒక్కరు పరిశీలించవలసి ఉంది.

**లోకల్ కేడర్ ఆర్గనైజేషన్**

ప్రస్తుతం అమలులో ఉన్న రాష్ట్రపతి ఉత్తర్వులు -1975 ప్రకారం ఉద్యోగుల పోస్టులను జిల్లా, జోనల్, రాష్ట్రస్థాయి కేడర్లుగా విభజించారు. నూతన ప్రతిపాదనలలో రాష్ట్రస్థాయి క్యాడర్ బదులుగా మల్టీ జోనల్ క్యాడర్‌ను ప్రతిపాదించారు.

జూనియర్ అసిస్టెంట్, తత్సమాన స్థాయి లేదా అంతకంటే తక్కువ స్థాయి క్యాడర్లు జిల్లా క్యాడర్‌గాను, జూనియర్ అసిస్టెంట్ పై స్థాయి నుండి సూపరింటెండెంట్ లేదా మొదటి స్థాయి గెజిటెడ్ అధికారి పోస్టు వరకు జోనల్ క్యాడర్‌గాను, ఆపై స్థాయి అధికారుల పోస్టులు మల్టీ జోనల్ క్యాడర్‌గాను విభజించారు.

ఉపాధ్యాయులకు సంబంధించి ఎస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్, తత్సమాన స్థాయి నాన్-గజిటెడ్ పోస్టులన్నీ జిల్లా క్యాడర్‌గా; గజిటెడ్ హెడ్‌మాస్టర్ గ్రేడ్-2, ఎంఇఓ, డైట్ లెక్చరర్, తత్సమాన స్థాయి పోస్టులన్నీ జోనల్ క్యాడర్‌గా, గజిటెడ్ హెడ్‌మాస్టర్ గ్రేడ్-1, డివైఇఓ, డైట్ సీనియర్ లెక్చరర్, ఆపై స్థాయి పోస్టులన్నీ మల్టీ జోనల్ క్యాడర్‌గా పరిగణించబడతాయి.

**ఉద్యోగుల కేటాయింపు :**

ఆర్టికల్ 371(డి) క్లాజ్ 3కు లోబడి ఆ,యా జిల్లా, జోనల్, రాష్ట్రస్థాయి క్యాడర్లకు ఈ క్రింది ప్రాధాన్యతలు ఆధారంగా ఉద్యోగుల కేటాయింపు జరుగుతుంది.

(1) పరిపాలనా సంబంధమైన అవసరాలు; (2) వయస్సు, సీనియార్టీ సమతుల్యం చేయడం ద్వారా లోకల్ కేడర్లలో కూర్పు; (3) రాష్ట్ర కేడర్‌లో పనిచేసిన సర్వీస్ కాలం; (4) స్థానిక చట్టాలపై అవగాహన కలిగి ఉండి సదరు ప్రాంత భాషలను మాట్లాడేవారు; (5) సాధ్యమైన పక్షంలో ఉద్యోగి ప్రాధాన్యత.

ఈ ప్రతిపాదనలు రాష్ట్రపతి ఆమోదం పొందిన తర్వాత నూతన జిల్లాలకు శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగులను కేటాయింపులు జరుగుతుంది. ఉద్యోగులను కేటాయించే ముందు ఆప్షన్ ఇచ్చి పై ప్రాధాన్యతల ఆధారంగా జిల్లాలకు కేటాయిస్తారు.

**నియామకం, బదిలీలు, పదోన్నతులు :**

ఏ కేటగిరీలోనైనా నియామకాలు, సీనియారిటీ, పదోన్నతులు బదిలీలు, ఆ,యా లోకల్ క్యాడర్లలోనే జరుగుతాయి.

– ఉన్నతస్థాయి పదవులకు ప్రమోషన్ల విషయంలో అన్ని స్థానిక క్యాడర్లలోని వ్యక్తులకు సమాన అవకాశాలు ఉంటాయి.

– ఒక జిల్లా నుండి మరొక జిల్లాకు లేదా ఒక జోన్ నుండి మరొక జోన్‌కు అంతర్‌జిల్లా బదిలీలను స్పౌజ్ కేటగిరీ మరియు పరస్పర బదిలీలకు మాత్రమే అనుమతిస్తారు. అలా బదిలీ అయిన వారు కొత్త జిల్లా సీనియారిటీ లిస్టులో చివరన చేర్చబడతారు.

– తదుపరి క్యాడర్‌లో తగిన అర్హతగలిగిన వ్యక్తులు అందుబాటులో లేనప్పుడు ప్రజా ప్రయోజనాల రీత్యా ఒక లోకల్ క్యాడర్ నుండి మరొక లోకల్ క్యాడర్‌కు తాత్కాలిక పద్ధతిని బదిలీ చేస్తారు.

**స్థానికత :**

ఉద్యోగుల వివిధ పోస్టుల ప్రత్యక్ష నియామకాలకు జూనియర్ అసిస్టెంట్ తత్సమాన స్థాయి లేదా దిగువ స్థాయి పోస్టులకు జిల్లా పరిధిగాను; జూనియర్ అసిస్టెంట్ పై పోస్టు నుండి

## ప్రతిపాదించిన నూతన జోనల్ వ్యవస్థ

అమలులో ఉన్న రాష్ట్రపతి ఉత్తర్వులు -1975 ప్రకారం విభజిత ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు జోన్‌లు ఉన్నాయి. వీటిని 6 జోన్‌లుగా మార్పు చేయాలనేది ప్రభుత్వ ప్రతిపాదన.

| ప్రస్తుత జోనల్ వ్యవస్థ | | ప్రతిపాదించిన నూతన జోనల్ వ్యవస్థ | |
|---|---|---|---|
| జోన్-1 | శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం | జోన్-1 | శ్రీకాకుళం, విజయనగరం,పార్వతీపురం (మన్యం) విశాఖపట్నం, అనకాపల్లి |
| జోన్-2 | తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా | జోన్-2 | అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ |
| | | జోన్-3 | పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్.టి.ఆర్. జిల్లా |
| జోన్-3 | గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు | జోన్-4 | గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు |
| జోన్-4 | కడప, కర్నూలు, అనంతపురం | జోన్-5 | తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, వై.ఎస్.ఆర్.కడప |
| | | జోన్-6 | నంద్యాల, కర్నూలు, అనంతపురం, శ్రీసత్యసాయి |

**గమనిక: జోన్-1,2,3లను మల్టీజోన్-1గా; జోన్-4,5,6లను మల్టీజోన్-2గా వర్గీకరించారు.**

మొదటి స్థాయి గెజిటెడ్ అధికారి వరకు జోన్ పరిధిగాను; మొదటి స్థాయి గెజిటెడ్ కంటే పైస్థాయి పోస్టులకు మల్టీజోన్ పరిధిగా నిర్ణయించారు.

**స్థానిక అభ్యర్థిత్వం :**

ఏదైన ఒక పోస్టుకు ప్రత్యక్ష నియామకం జరిపినపుడు సదరు స్థానిక ప్రాంతానికి సంబంధించిన వ్యక్తినే స్థానిక అభ్యర్థిగా పరిగణిస్తారు. జిల్లా స్థాయి నాన్-గజిటెడ్ పోస్టులకు ఆ,యా జిల్లాలకు సంబంధించిన వ్యక్తులే లోకల్ అభ్యర్థులుగా పరిగణించబడతారు. అట్లే జోనల్ స్థాయి పోస్టులకు సంబంధిత జోన్‌లోని జిల్లాలకు చెందిన వ్యక్తులే స్థానిక అభ్యర్థులుగా పరిగణించబడతారు.

(1) ఒక పోస్టుకు సంబంధించిన రిక్రూట్‌మెంట్ కొరకు కనీస విద్యార్హత నిర్ణయించినపుడు ఆ విద్యార్హత సాధించే నాటికి 7 సం॥ల కాలంలో కనీసం 4 వరుస విద్యా సంవత్సరాలు ఏ విద్యా సంస్థలో చదివారనేదాని ప్రమాణికంగా స్థానికత నిర్ణయిస్తారు.
ఉదా: కనీస విద్యార్హత 10వ తరగతి అయితే 4-10 తరగతులు చదివిన కాలం 7 సం॥లలో 4 సం॥లు ఏ జిల్లా విద్యా సంస్థల లో చదివితే ఆ జిల్లా స్థానిక జిల్లాగా నిర్ణయించ బడుతుంది.

(2) రిక్రూట్‌మెంట్ కొరకు కనీస విద్యార్హత నిర్ణయించుకుంటే నోటిఫికేషన్ జారీ చేసేనాటికి 7 సం॥ల కాలంలో 4 సం॥లు కాలం ఎక్కడ నివాసం వుంటే అక్కడ స్థానిక అభ్యర్థిగా నిర్ణయిం చబడతారు.

(3) అంధ, మూగ, చెవిటి అంగవైకల్యం కలిగిన వారు స్పెషల్ పాఠశాలలో చదివిన నేపథ్యంలో తల్లిదండ్రుల స్థానిక జిల్లాను అభ్యర్థి స్థానిక జిల్లాగా పరిగణిస్తారు.

(4) రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి, ఉద్యోగ రీత్యా ఇతర రాష్ట్రాలలో పనిచేస్తూ, వారి పిల్లలు ఆంధ్రప్రదేశ్‌లో కాక బయటి రాష్ట్రాలలో చదువుతున్నపుడు తల్లి లేదా తండ్రి యొక్క స్థానిక జిల్లాను లేదా మరేదైనా ప్రాంతాన్ని స్థానిక ప్రాంతంగా నిర్ణయించుకునే అవకాశం ఇస్తారు.
(ఈ అవకాశం ప్రభుత్వ ఉద్యోగులందరికి ఒకసారి మాత్రమే ఇస్తారు).

**ప్రత్యక్ష నియామకాలకు రిజర్వేషన్ :**

(1) అమలులో ఉన్న రాష్ట్రపతి ఉత్తర్వులు -1975 ప్రకారం జిల్లా స్థాయి పోస్టుల నియామకాలలో 80:20, జోనల్ స్థాయిలో 70:30, 60:40 నిష్పత్తి ప్రకారం లోకల్, నాన్ లోకల్ అభ్యర్థుల నియామకం జరుగుతున్నది.

అయితే గతంలో ఈ నిష్పత్తిని పాటించడంలో జరిగిన పొరబాట్ల కారణంగా జిల్లాలలో ఉండవలసిన సంఖ్యకంటే ఎక్కువ సంఖ్యలో నాన్ లోకల్ ఉద్యోగులు నియామకం జరిగింది. 2008లో 610 జిఓను అమలు చేయడం ద్వారా నాన్‌లోకల్ ఉద్యోగులను బలవంతంగా స్వంత జిల్లాలకు పంపించారు. అయినా ఇప్పటికీ వివాహితులైన మహిళా ఉద్యోగులు, ఇతర కారణాలతోనూ కొంత మంది కొనసాగుతున్నారు. వీరికి బదిలీలలో అవకాశం కల్పించినప్పటికీ ప్రమోషన్లు ఇవ్వడంలేదు. ఈ సమస్య పరిష్కారం చేయవలసి ఉంది.

(2) **నూతన ప్రతిపాదనలలో జిల్లా, జోనల్, మల్టీ జోనల్ అన్ని స్థాయిలలో 95:5 నిష్పత్తిలో నియామకాలు చేయాలని ప్రతిపాదించారు.**

ఏదైనా ఒక పోస్టుకు తగిన అర్హతలు కలిగిన స్థానిక అభ్యర్థులు లేకుంటే ఆ పోస్టులను తగిన అభ్యర్థులు దొరికే వరకు 3 సం॥ల పాటు భర్తీ చేయకుండా తదుపరి నోటిఫికేషన్‌కు క్యారీ ఫార్వర్డ్ చేస్తారు. అప్పటికీ స్థానిక అభ్యర్థి లభించకపోతే ఇతర లోకల్ క్యాడర్ అభ్యర్థులతో తాత్కాలికంగా భర్తీ చేయవచ్చు.

**మినహాయింపులు :**

(1) రాష్ట్ర ప్రభుత్వ సచివాలయ ఉద్యోగులు; (2) వివిధ ప్రభుత్వ విభాగాధిపతులు (డిపార్ట్‌మెంట్ హెచ్ఓడిలు); (3) ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యాలయంలో పనిచేసే వారు; (4) రాష్ట్రస్థాయి కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు; (5) మేజర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులకు సంబంధించి మినిస్టీరియల్ మరియు టెక్నికల్ సర్వీస్‌లలో పనిచేసే నాన్ గెజిటెడ్ ఉద్యోగులు; (6) రాజధాని ప్రాంతంలో కమీషనరేట్‌లో గల పోలీస్ నియామకాలకు రాష్ట్రపతి ఉత్తర్వులు వర్తించకుండా మినహాయింపు ఇచ్చారు. రాజధాని ప్రాంతంలో గల పై విభాగాలలో పై అందరికి సమాన అవకాశాలు ఉంటాయి.

**జోన్ విభజన వల్ల ఏర్పడుతున్న సమస్యలు :**

(1) పాడేరు ప్రాంతం గత విశాఖపట్నం జిల్లా జోన్-1 పరిధిలో ఉంది. ఈ పాడేరు ప్రాంతం ఇటీవల క్రొత్తగా ఏర్పాటు చేసిన అల్లూరి సీతారామరాజు జిల్లాకు కేటాయించబడింది. అల్లూరి సీతారామరాజు జిల్లా జోన్-2 (కాకినాడ)లో కలపడం వల్ల పాడేరు ప్రాంతం కూడా జోన్-2 పరిధిలోకి వస్తుంది.

(2) సూళ్ళూరు పేట నుండి గూడూరు వరకు గల 15 మండలాలు ఉమ్మడి జిల్లా నెల్లూరులో జోన్-3 పరిధిలో ఉన్నాయి. వీటిని క్రొత్తగా ఏర్పాటుచేసిన తిరుపతి జిల్లాకు కేటాయించారు. ఇప్పుడు తిరుపతి జిల్లాను జోన్-4కు కేటాయించారు. దీనివల్ల 15 మండలాలు జోన్-4 పరిధిలోకి వచ్చాయి.

(3) ఉమ్మడి రాష్ట్రంలో విద్య, ఉపాధి అవకాశాలలో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో స్థానికులకు తగిన న్యాయం జరగలేదని, ఏర్పడిన వివాదాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం చేసిన రాజీ మేరకు 1975లో లోకల్ క్యాడర్ ఆర్గనైజేషన్ జరిపి రాష్ట్రపతి ఆమోదంతో అమలు చేయడం జరిగింది. తెలంగాణా, ఆంధ్ర రెండు కొత్త రాష్ట్రాలు ఏర్పడిన తర్వాత కూడా ఆర్టికల్ 371(డి) ప్రకారమే నియామకాలు, ప్రమోషన్లు చేపట్టాలని విభజన చట్టంలో చేర్చారు. కనుక కొత్త ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతిపాదనలపై అధ్యయనం చేయాలి.

# ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యకు పరిష్కారం లభించేనా?...

నూతన జిల్లాల ఏర్పాటు ఆధారంగా విద్య, ఉపాధి తదితర అంశాలలో స్థానికత నిర్ధారిస్తూ ప్రస్తుతం అమలులో ఉన్న రాష్ట్రపతి ఉత్తర్వులు-1975లోని నిబంధనల సవరణకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంది. ఈ నేపథ్యంలో దశాబ్దాల తరబడి పరిష్కారం కాకుండా పోయిన ఉపాధ్యాయ ఉమ్మడి సర్వీస్ రూల్స్ అంశం మరోసారి తెరపైకి రానుంది.

భాషా రాష్ట్రాలు ఏర్పడేటప్పుడు తెలంగాణా ప్రాంతం వారికి అన్యాయం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్‌లో విలీనం కావడానికి అక్కడి ప్రజలు ఒప్పుకోలేదు. అయితే, 1956లో కుదిరిన "పెద్ద మనుషుల ఒప్పందం" ప్రకారం తెలంగాణాకు ప్రత్యేక రక్షణలు కల్పించడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడ్డది. పెద్దమనుషుల ఒప్పందానికి అనుగుణంగా చేసిన పబ్లిక్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ 1959లో అమలులోకి వచ్చింది. దీనిపై ఏర్పడిన వివాదాలపై ఉభయులను చల్లార్చేందుకు 1973లో కేంద్ర ప్రభుత్వం 6 పాయింట్ల ఫార్ములా (6 points formula) పేరుతో ఒక రాజీ ఒప్పందాన్ని కుదిర్చింది.

**6 Points formula ముఖ్యాంశాలు :**

(1) ముల్కీ నిబంధనలు, తెలంగాణా ప్రాంతీయ కమిటీ రద్దు చేయడం; (2) నాన్-గజిటెడ్ పోస్టులలో స్థానిక అభ్యర్థులకే ప్రాధాన్యతనివ్వడం; (3) ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ట్రిబ్యునల్ ఏర్పాటు; (4) వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఉప కమిటీలు, రాష్ట్రస్థాయి ప్లానింగ్ బోర్డు ఏర్పాటు; (5) హైదరాబాద్‌లో సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటు; (6) పై ఐదు అంశాలు అమలు జరపడానికి రాజ్యాంగ సవరణ చేయడం.

కె.ఎస్.ఎస్.ప్రసాద్
రాష్ట్ర ప్రధానకార్యదర్శి
యుటియఫ్

ఈ 6 పాయింట్ల ఫార్ములా ఆధారంగా ఉద్యోగుల సర్వీస్‌లను లోకల్ క్యాడర్ ఆర్గనైజేషన్ చేస్తూ జిఓ ఎం.ఎస్.నం.674 జిఏడి; తేదీ.20.10.1975 వెలువడింది. దీనినే రాష్ట్రపతి ఉత్తర్వులు-1975 గా పేర్కొంటారు. తర్వాత దీనిని ఆర్టికల్ 371(డి) పేరుతో 32వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగంలో చేరుస్తూ రక్షణ కల్పించారు.

రాష్ట్రపతి ఉత్తర్వులు -1975 ప్రభుత్వ ఉపాధ్యాయులకు మాత్రమే వర్తింపజేసి లోకల్ క్యాడర్ ఆర్గనైజేషన్ చేసారు. మిగిలిన మేనేజ్‌మెంట్లలోని ఉపాధ్యాయులను పరిగణనలోకి తీసుకోకుండా గజిటెడ్ స్థాయి ప్రమోషన్లు అన్ని ప్రభుత్వ ఉపాధ్యాయులకే ఇవ్వబడ్డాయి.

1981లో పంచాయితీరాజ్ ఉద్యోగులతోబాటు ఉపాధ్యాయుల సర్వీసులు కూడా ప్రొవిన్షియలైజేషన్, లోకల్ క్యాడర్ ఆర్గనైజేషన్ చేస్తూ ఆర్డినెన్స్ 20/81 జారీ చేసారు. దీని ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే ఉత్తర్వులు, సౌకర్యాలు అన్ని పంచాయితీరాజ్ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు కూడా వర్తిస్తాయి.

తర్వాత జిఓ 278 విద్య; తేదీ.20.06.1983 ద్వారా పంచాయితీరాజ్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ రూపొందించి ఏపి ఎడ్యుకేషనల్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్‌లో పార్ట్-2గా చేర్చారు. (ప్రభుత్వ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ పార్ట్-1గా ఉన్నాయి).

1985లో కలక్టర్లు చైర్మన్లుగా జిల్లా విద్యా బోర్డులు ఏర్పరచాలని ప్రభుత్వ పంచాయితీరాజ్ ఉపాధ్యాయుల సర్వీస్‌లను విద్యాబోర్డు యాజమాన్యం పరిధిలోకి తేవాలని, ప్రధానోపాధ్యాయుల పోస్టును జోనల్ క్యాడర్‌గా ఉండాలని పేర్కొంటూ జిఓ 435 విద్య; తేదీ.04.10. 1985 వెలువడింది. అంతేగాక ప్రభుత్వ పంచాయితీరాజ్ ఉపాధ్యాయుల ఇరువురికి ఉమ్మడి సీనియార్టీ రూపొందించి ప్రమోషన్లు ఇవ్వాలని మరో ఉత్తర్వులు జిఓ 436 విద్య; తేదీ.04.10. 1985 జారీ చేసారు. కాని, అమలులో అనేక ఆటంకాలు ఏర్పడ్డాయి.

ఉమ్మడి సీనియార్టీ ప్రకారం ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా ప్రమోషన్ అవకాశాలు కల్పించాలని చేసిన అనేక పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం 1998లో ఉమ్మడి సర్వీస్ రూల్స్ జిఓలు 505, 538 రూపొందించి అమలు చేసింది. అయితే ప్రభుత్వ ఉపాధ్యాయులు ట్రిబ్యునల్‌ను ఆశ్రయించడంతో కోర్టు వారికి అనుకూలంగా తీర్పు ఇచ్చిన కారణంగా ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలుకు బ్రేక్ పడింది.

2002లో ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 95,96 జిఓలు రూపొందించి మరొకసారి ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేసారు. దీనిపై కూడా ప్రభుత్వ ఉపాధ్యాయులు కోర్టులను ఆశ్రయించడంతో ఉత్తర్వుల అమలు మరోసారి నిలిచిపోయింది. తర్వాత ప్రభుత్వ, పంచాయితీరాజ్ ఉపాధ్యాయులతోబాటు ప్రభుత్వం కూడా సుప్రీం కోర్టును ఆశ్రయించగా రాష్ట్రపతి అనుమతితో ఉమ్మడి సర్వీస్ రూల్స్ రూపొందించుకోవచ్చునని సర్వోన్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది.

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రపతి ఆమోదంతో 72,73, 74 జిఓల ద్వారా నూతన సర్వీస్ రూల్స్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూపొందించడం జరిగింది. వీటిపై కూడా ప్రభుత్వ ఉపాధ్యాయులు ట్రిబ్యునల్‌లో కేసు వేసారు. అయితే ఈలోగా రాష్ట్ర విభజన జరగడం, ట్రిబ్యునల్ రద్దుకావడంతో సమస్య రాష్ట్ర హైకోర్టుకు బదలాయించ బడింది. కాని, మన రాష్ట్ర హైకోర్టు మాత్రం ఈ ఉత్తర్వులపై ఎటువంటి స్టే ఇవ్వలేదు.

కాగా, తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన రాష్ట్రపతి ఉత్తర్వులలో ప్రభుత్వ, పంచాయితీరాజ్ ఉపాధ్యాయుల సర్వీస్‌లను లోకల్ క్యాడర్ ఆర్గనైజేషన్‌లో చేర్చింది. కాని, వారి సర్వీస్‌లను ఇంటిగ్రేడ్ చేస్తూ నిబంధన రూపొందించడంతో తెలంగాణా హైకోర్టు స్టే ఇచ్చింది. దీంతో మన రాష్ట్ర ప్రభుత్వం కూడా కొత్తగా రూపొందించిన ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలుకు పూనుకోలేదు.

కాబట్టి ఇప్పుడు ప్రతిపాదిస్తున్న రాష్ట్రపతి ఉత్తర్వుల డ్రాఫ్ట్‌లో ప్రభుత్వ, పంచాయితీరాజ్ ఉపాధ్యాయులు ఇరువురిని లోకల్ కేడర్ ఆర్గనైజేషన్‌లో చేరుస్తూ నిబంధన రూపొందించాలి. రాష్ట్రపతి ఆమోదం జరిగిన తర్వాత రెండింటికి ఉమ్మడి సర్వీస్‌రూల్స్ రూపొందించాలి. ప్రభుత్వ ప్రంచాయితీరాజ్ ఉపాధ్యాయుల సర్వీస్‌లతోబాటు మున్సిపల్, ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయుల సర్వీస్‌లను కూడా ఒకే గొడుగు క్రిందకు తీసుకువచ్చేందుకు వీలుగా రాష్ట్రపతి ఉత్తర్వుల డ్రాఫ్ట్ తయారు చేయాలి.

ఈ సమస్య పరిష్కారానికి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో ఉన్న ఉపాధ్యాయ సంఘాలు, విద్యాశాఖ అధికారులు మరియు విద్యాశాఖ మంత్రితో జిఏడి సమక్షంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పరిష్కారం కనుగొనాలని యుటియఫ్‌గా సూచించడం, అధికారులు కూడా అంగీకరించడం జరిగింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్‌కు ఒక పరిష్కారం చూపుతుందని ఆశిద్దాం.

# ఉపాధ్యాయుడు మనో విజ్ఞాన శాస్త్రానికి మరింత పదును పెట్టాలి

బి.గోపీమూర్తి
UTF రాష్ట్ర కోశాధికారి

కొఠారి చెప్పినట్లు "దేశ భవిష్యత్తు తరగది గదుల్లో నిర్మించ బడుతుంది. ఉపాధ్యాయుడు జాతి నిర్మాత. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చితిద్దే బాధ్యత ఉపాధ్యాయుడిదే. విద్యార్థుల మనస్సు, మెదడు తెల్లకాగితంలాంటిది. అటువంటి మనస్సులో, మెదడుల్లో విజ్ఞానాన్ని నింపి, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దే వారు ఉపాధ్యాయులు. ఇదంతా గతం. ఇప్పుడు పరిస్థితులు దానికి భిన్నంగా ఉన్నాయి. స్వార్ధపరుల స్వప్రయోజనాలతో సమాజం పాడైంది. ఆ పాడైన సమాజంలో ఉన్న విద్యార్థుల మనస్సు, మెదడు ప్రభావితం అయ్యింది. తద్వారా ఉపాధ్యాయుల పట్ల విద్యార్థుల ప్రవర్తన మారింది. సోషల్ మీడియా ప్రభావం విద్యార్థులపై బాగా పడింది. విద్యార్థులకు, ఉపాధ్యాయుల పట్ల గౌరవం, చదువు పట్ల ధ్యాస రెండూ తగ్గాయి. ఇటువంటి విద్యార్థులను సమాజానికి ఉప యోగపడే మంచి పౌరులుగా తీర్చిదిద్దడం ఇప్పుడు ఉపాధ్యాయులకు కత్తిమీద సాములా తయారైంది. అందుకే ప్రస్తుత ఉపాధ్యాయులు బోధనా పద్ధతుల్లో కొంత మార్పు చేసుకొనవలసిన అవసరం ఉంది. మనో విజ్ఞాన శాస్త్రాన్ని మరింత అధ్యయనం చేసి, ప్రక్కదారి పట్టే విద్యార్థులను సక్రమమార్గంలో పెట్టే విధంగా ప్రయత్నించాలి. ఇది చెప్పడానికి సులభమైనా చేయడం కొంచెం కష్టమే.

రెండోవైపు నుండి ప్రభుత్వం విద్యా సంస్కరణల పేరుతో పాలకులు చేపట్టే చర్యలకు ఉపాధ్యాయులు మరింత సతమత మౌతున్నారు. ఉపాధ్యాయులను అంతర్జాల కభందహస్తాలులో ప్రభుత్వం. బంధిస్తుంది ఉపాధ్యాయులచే టాయిలెట్ ఫోటోలు తీయించడం, ఎండిఎం యాప్‌లో నమోదు చేయడం, ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు, జెవికె కిట్స్ థంబ్ వేయించడం, అమ్మఒడి, నాడు-నేడు, రిథమ్ యాప్ మొ॥ బోధనేతర పనులు వలన ఉపాధ్యాయుడి యొక్క బోధన గంటలు కుదించుకుపోవడమే కాకుండా బోధనా సామర్థ్యం కూడా దెబ్బతింటున్నది.

ప్రభుత్వ పాఠశాలల నిర్వీర్యం, ఉపాధ్యాయుల సంఖ్య కుదింపు వంటి చర్యలతో తీవ్రమైన మానసిక ఒత్తిడికి ఉపాధ్యాయులు గురి అవుతున్నారు.

ఒకవైపు ప్రభుత్వ విద్యారంగాన్ని పాలకులు వదిలించు కోవడానికి చూస్తుంటే, రెండోవైపు కార్పొరేట్ శక్తులు ప్రభుత్వ విద్యారంగాన్ని కబళించడానికి చూస్తున్నాయి. పాలకులే బడిఈడు పిల్లలను ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో జాయిన్ అయ్యే విధంగా ప్రోత్సహిస్తున్నారు. అందులో భాగంగానే అమ్మఒడి పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రయివేటు పాఠశాలలకు కూడా వర్తింపజేస్తున్నారు. విద్యాహక్కు చట్టం పేరుతో ప్రభుత్వమే నేరుగా సచివాలయ వాలంటీర్ల ద్వారా ప్రతి గ్రామంలో ఉన్న బడి ఈడు పిల్లలలో 25 శాతం విద్యార్థులు ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో జాయిన్ చేయించడం జరిగింది. ఇప్పటికే సగం విద్యారంగాన్ని కార్పొరేటు విద్యారంగం మింగేసింది. కొత్త లెక్కలు తీస్తే మరింతగా విద్యారంగం ప్రైవేటు, కార్పొరేట్ శక్తుల వశం అయ్యింది. దీనివలన రాజ్యాంగ బద్ధంగా కల్పించవలసిన ఉచిత నిర్బంధ విద్య లక్ష్యం దెబ్బతింటోంది. ఒకనాటికి పేద విద్యార్థులకు ప్రభుత్వ విద్య అందని ద్రాక్షగా మారి విద్యాభివృద్ధి తిరోగమనం వైపు పోతుంది.

ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగానికి నాడు-నేడు, అమ్మఒడి, జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద, డిజిటల్ క్లాస్ రూమ్‌ల పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నట్లు సమాజానికి చెబుతూనే రెండోవైపు ప్రాథమిక పాఠశాలల్ని బలహీనపరచడం, అమ్మఒడి ప్రైవేట్ పాఠశాలలకు కూడా వర్తింపజేయడం, విద్యాహక్కు చట్టం పేరుతో విద్యార్థులను ప్రయివేట్ పాఠశాలకు జాయిన్ చేయించడం వంటి చర్యలతో ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీనపరుస్తోంది. దీనికి తోడు విద్యాశాఖాధికారులు సైతం పాఠశాలలకు, ఇళ్ళకు వెళ్ళి ఉపా ధ్యాయులు పాఠాలు చెప్పడం లేదు, నోట్సులు దిద్దడం లేదంటూ వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడం జరుగుతున్నది.

ఇలాంటి చర్యల వల్ల రాబోయే కాలంలో ప్రభుత్వ విద్యారంగం మనుగడకే తీవ్రమైన ముప్పు వాటిల్లనుంది. తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు ఈ విషయాలను గమనించడం లేదు. ఊరిలో బడి, గుడి ఉంటే గుడికే ప్రాధాన్యమిచ్చే పరిస్థితి. గుడికి వెళ్ళితే పుణ్యం వస్తుందో లేదో తెలియదు కాని, ప్రభుత్వ బడికి వచ్చిన పిల్లలకు బడి బ్రతుకుదెరువు నేర్పుతుంది. పిల్లలకు బ్రతుకుదెరువు నేర్పే పాఠశాలలను ప్రభుత్వం నేడు బలిపీఠం ఎక్కిస్తోంది. ఈ సత్యాన్ని పిల్లల తల్లిదండ్రులతోబాటు ఉపాధ్యాయులు, విద్యారంగ శ్రేయోభి లాషులు కూడా గ్రహించాలి.

ప్రభుత్వ విద్యారంగం బలంగా ఉంటేనే విలువలతో కూడిన మంచి సమాజం ఏర్పడుతుంది. కావున హక్కుల సాధనకు జరిపే పోరాటాలతో పాటు ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి కూడా ప్రతీ ఉపాధ్యాయుడు పోరాడవలసిన సమయం ఆసన్నమైనది. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునే పోరాటమంటే ఈ దేశ భవిష్యత్ కోసం చేస్తున్న పోరాటమని గ్రహించాలి. తన మనుగడకు కూడా వర్తిస్తుందని తెలుసుకోవాలి. ఇప్పటికైనా మనోనేత్రాన్ని తెరచి విజ్ఞాన శాస్త్రానికి, మెదడుకు పదును పెట్టాలి. తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్య పట్ల నమ్మకం కలిగించాలి. విద్యార్థులను సమాజానికి ఉపయోగపడే వారీగా తీర్చిదిద్దాలి. తద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని భవిష్యత్ తరాలకు మిగల్చాలి.

# తరగతిగదిలో సాంకేతిక వినియోగం పరిమితం చేయాలి

## 2023 యునెస్కో రిపోర్ట్

ఎస్.పి.మనోహర్ కుమార్
యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి

గ్లోబల్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ రిపోర్ట్ సిరీస్‌లో భాగంగా 6వ సిరీస్‌ను జూలై 27వ తేదీన ఉరుగ్వేలోని మాంటే విడియోలో 15దేశాల విద్యాశాఖా మంత్రుల సమక్షంలో యునెస్కో విడుదల చేసింది. గ్లోబల్ ఎడ్యుకేషన్ మానటరింగ్ రిపోర్టు అనేది ఒక స్వచ్ఛంద వార్షిక ప్రచురణ. వివిధ దేశాల ప్రభుత్వాలు, ఏజెన్సీలు మరియు ప్రైవేట్ ఫౌండేషన్ సహకారంతో ప్రతి సంవత్సరం యూనెస్కో ప్రచురిస్తుంది. ఈ సంవత్సరం విడుదల చేసిన రిపోర్టు యొక్క థీమ్. "Technology in Education - A tool on whoe term"

విద్యారంగంలో సాంకేతికత కోవిడ్ -19 కాలంలో దేశ విదేశాల లో విస్తృతంగా ఉపయోగించబడింది. స్మార్ట్ టీవిలు, స్మార్ట్ ఫోన్‌లు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సైతం అందుబాటులోకి వచ్చాయి. నిజంగా కోవిడ్ కాలంలో విద్యారంగం దెబ్బతినకుండా డిజిటల్ విధానం ఆదుకుంది. కానీ ఆధునిక సాంకేతిక అందుబాటులో లేక కోట్లాదిమంది విద్యార్థులు చదువుకు దూరమయ్యారు. తదనంతర కాలంలో ప్రపంచవాప్తంగా పరిస్థితులు మెరుగుపడిన తర్వాత కూడా సాంకేతికతను ఉపయోగించడం మనం చూస్తున్నాం. ఈ నేపథ్యంలో యునెస్కో 14 దేశాలలో చదువులపై సాంకేతిక రంగ ప్రభావాన్ని అధ్యయనం చేసి 435 పేజీలతో నివేదికను విడుదల చేసింది. యునెస్కో డైరక్టర్ జనరల్ ఆడ్రే అజూలే స్పందిస్తూ “ఏ సాంకేతిక సాధనం కూడా ఉపాధ్యాయులకు ప్రత్యా మ్నాయం కాదని, విద్యార్థుల అభ్యసనానికి సాంకేతిక సాధనాలు అదనపు వనరులుగా మాత్రమే ఉండాలని, అది విద్యాభ్యసన మెరుగుదలకు ఉపయోగపడేవిధంగా ఉండాలని, నేటి తరం విద్యార్థికి సాంకేతికత లేకపోయినా, జీవించడం కూడా నేర్పించాలని కోరారు”.

ఈ అధ్యయనం వచ్చిన ఫలితాల ఆధారంగా భవిష్యత్ విద్యా ప్రణాళికలను ప్రకటించాలని ప్రపంచ దేశాలలోని విద్యారంగ నిపుణులు, విద్యా ప్రణాళికా రచయితలను (పాలసీ మేకర్స్)ను కోరారు.

“స్మార్ట్‌ఫోన్‌ల ద్వారా విద్యాబోధన వలన కలిగే లాభం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుందని, విద్యార్థి కేంద్రంగా ఉపాధ్యాయుల బోధన ఉండాలని, డిజిటల్ పరికరాలు అతి వినియోగం వలన విద్యార్థుల ప్రవర్తనలో మార్పులు, అతిగా స్పందించడం పెరిగిందని, డేటా సురక్షితం కాకపోవడంతో సైబర్ నేరాలు పెరిగాయని, విద్యార్థులలో ఏకాగ్రత, స్థిరంగా ఆలోచించే తత్వం దెబ్బతింటుందని, విద్యార్థులలో డిజిటల్ అసమానతలు పెరిగిపోతున్నాయని, డిజిటల్ విద్యావనరులు అత్యంత ఖరీదైనవిగా ఉన్నాయని, 31%మందికి కనీసం డిజిటల్ విద్య అందుబాటులో లేదని, విద్యార్థి-ఉపాధ్యాయుల మధ్య ఉండాల్సిన కనీస కమ్యూనికేషన్ కూడా దిగజారి పోతుందని దీనిని నిలువరించకపోతే భవిష్యత్తులో అతిగా సాంకేతికతను ఉపయోగించే విద్యార్థి, సృజనాత్మక ఆలోచనలు కోల్పోయి, నిత్యజీవితంలో మెకానికల్‌గా మారిపోయే దుస్థితి ఏర్పడుతుందని” ఈ రిపోర్ట్ హెచ్చరించింది.

దీనికి గాను గ్లోబల్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ రిపోర్ట్ -2023 కొన్ని సిఫార్సులను చేసింది. ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకునే సందర్భములో వాణిజ్య ప్రయోజనాలతో పాటు సామాజిక లాభాన్ని కూడా దృష్టిలో ఉంచుకోవాలి. స్వల్పకాలిక ప్రయోజనాల కంటే, దీర్ఘకాలిక నష్టాలను లెక్కవేయాలి. డిజిటల్ విధానం ఉపయోగించే సందర్భములో విద్యార్థుల మరియు ఉపాధ్యాయులు వ్యక్తిగత డేటా గోప్యత, భద్రతకు చట్టాలు చేయాలి. విద్యార్థుల ఆరోగ్యాన్ని దెబ్బతీయ కుండా జాగ్రత్త పడాలి. విద్యారంగంలో విద్యార్థులకు అభ్యసన కార్యక్రమం మెరుగుపడేందుకు మాత్రమే ఉపయోగించాలని, ఉపాధ్యాయులకు డిజిటల్ సాంకేతికత సహాయకారిగా మాత్రమే ఉండాలని, ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయంగా మారకుండా జాగ్రత్త పడాలని సూచించారు. స్మార్ట్‌ఫోన్, టాబ్‌ల చదువులను పూర్తిగా తగ్గించి వేయాలని, తరగతిలో స్మార్ట్ ఫోన్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి వేయాలని సూచించారు.

### బోధనలో సాంకేతిక సరైనదేనా?

డిజిటల్ విద్యా విధానం వలన చదువులు మెరుగుపడ్డాయని చెప్పడానికి నేటికీ బలమైన అధ్యయనం లేదు. విద్యార్థులలో ఆలోచనా శక్తిని కట్టడి చేసే విధానంగా సాంకేతికత నిలుస్తుంది. సృజనాత్మకతను కోల్పోయేట్టు చేస్తుంది. లెర్నింగ్ బై డూయింగ్‌కు ఇది పూర్తి విరుద్ధం.

### అందరికీ సమానంగా అందుతుందా?

డిజిటల్ సాంకేతిక పరికరాలు అత్యంత ఖరీదైనవిగా ఉన్నాయి. పైగా ఇవి ప్రతి 36 నెలలకు అప్‌గ్రేడ్ కావడం లేదా కొత్తవి రావడం జరుగుతుంది. ఈ క్రమంలో డిజిటల్ విద్య కొందరికే అందుబాటులో ఉంటున్న సంగతి కోవిడ్-19 కాలంలోనే మన అనుభవంలోకి వచ్చింది.

### బోధనాభ్యసనాన్ని కొలవగలమా?

డిటిజల్ విద్యా విధానంలో, సాంకేతిక రంగంలో ఉండే వెసులుబాటు కారణంగా లెర్నింగ్ ప్రాసెస్ ఒకవైపు నుంచే ఉంటుంది. రెండవవైపు పాసివ్‌గా ఉండటం వలన లెర్నింగ్ ప్రాసెస్‌ను అంచనా వేయడం సాంకేతికపరంగానే చేయగలం కానీ పూర్తిస్థాయి అంచనా, నాణ్యతను అంచనా వేయలేం.

### సుదీర్ఘకాలం నిలబడగలిగేనా?

విద్యా సాంకేతికత ఉపయోగించడం వలన విద్యాభ్యసనం సుదీర్ఘ కాలం ఉంటుందని చెప్పగలిగే అధ్యయనాలు నేటికీ అందుబాటులో లేవు.

సాంకేతికతతో వ్యక్తిగత వెసులుబాటు బాగున్నా సామాజికంగా అది కలిగించే దుష్పరిణామాలు దృష్టిలో ఉంచుకుని విద్యా విధాన

నిర్ణయాలు తీసుకోవాలని ప్రపంచ దేశాలకు సూచించింది. గ్లోబల్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ రిపోర్టు-2023 సూచనలను అమలు చేయడానికి తక్షణమే ఫ్రాన్స్, ఫిన్లాండ్ మరియు నెదర్లాండ్స్ అంగీకరించడం మంచి పరిణామంగా చెప్పవచ్చు. చైనాలో ఇప్పటికే బోధనలో సాంకేతికతను 30% మించకుండా కట్టడి చేయడం జరిగింది. మిగిలిన ప్రపంచ దేశాలు కూడా ఆ దిశగా ముందడుగు వేస్తాయని ఆశిద్దాం.

ఇక మన ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో సాంకేతికతను ఇబ్బడి ముబ్బడిగా అందుబాటులోకి ప్రభుత్వం తీసుకురావడం మనం చూస్తున్నాం. ఏ దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా విద్యారంగంలో సాంకేతికత బోధన మెరుగుదలకు మాత్రమే ఉపయోగపడాలి. దీనితో పాటు ఆన్‌లైన్ విద్య అనేది బోధనలో అభ్యసనలో అదనపు వనరుగా ఉండాలి. ఆంధ్రప్రదేశ్‌లో గత రెండు సంవత్సరాలు విద్యా రంగంలో సాంకేతిక విప్లవం మొదలయ్యిందని చెప్పవచ్చు. దీనికంటే 2 సం॥ల ముందు నుంచి యాప్‌ల పేరుతో నిరంతరం పాఠశాల, ఉపాధ్యాయుల, విద్యార్థుల సమాచారాన్ని సేకరించడం జరుగుతోంది. విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల ముఖాధారిత హాజరు, ఐఎంఎంఎస్, యాప్, స్టూడెంట్స్ మార్క్స్ ఎంట్రీ, ఇతర ఇన్ఫర్మేషన్, టాయిలెట్స్, గుడ్డు, చిక్కి, బియ్యం వంటి నిరంతర రోజువారీ పనులుగా ఉన్నాయి. పాఠశాలలో వీటివలన విలువైన బోధనా సమయం కోల్పోతున్నాం.

బైజూస్ ట్యాబ్‌ల వినియోగం, తరగతి గదిలో ఐఎఫ్‌పి ద్వారా బోధన, పర్యవేక్షణ పేరుతో ఆధునిక సాంకేతికతను పరిమితికి మించి వినియోగిస్తున్న అంశాన్ని ఆంధ్రప్రదేశ్ విద్యారంగ ప్రణాళిక రచయితలు గమనంలో ఉంచుకోవాలి.

గత 4 సం॥లుగా ఒక్క డిఎస్‌సి నోటిఫికేషన్ కూడా వేయకుండా జిఓ 117 పేరుతో పాఠశాలల విలీనం చేయడం వలన రాష్ట్రంలో 3 జిల్లాలు మినహా అన్ని జిల్లాలలో ఉపాధ్యాయ పోస్టులు సర్‌ప్లస్‌గా మారాయి. నాణ్యమైన ఉపాధ్యాయుల నియామకం చేయకుండా ఉన్నత పాఠశాలల్లో టిపిఆర్‌ను పెంచి ఉపాధ్యాయులపై తీవ్రమైన పని భారం మోపి, సాంకేతిక వినియోగాన్ని పెంచి, పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులపై ఒత్తిడికి గురి చేయడం విద్యారంగానికి మంచిది కాదు.

గ్లోబల్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ రిపోర్టు పాఠశాలలో స్మార్ట్‌ఫోన్‌లు వద్దని సూచిస్తే ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాలలో స్మార్ట్‌ఫోన్‌లను తప్పని సరిగా ఉపయోగించాల్సిన పరిస్థితి. ఉపాధ్యాయులకు బదులుగా సాంకేతికత ఉపయోగించడం సరైనది కాదు. ఉపాధ్యాయులను నియామకం చేసి, నాణ్యమైన ఉపాధ్యాయ వర్గాన్ని అందించడం ద్వారా బోధనాభ్యసన మెరుగుపడాలే తప్ప, సాంకేతిక పరికరాలు ఉపాధ్యాయలకు ప్రత్యామ్నాయం కాదనే యునెస్కో సూచనను పరిగణనలోకి తీసుకుని భవిష్యత్ విద్యారంగ ప్రణాళికలు తయారు చేయాలి. ☯

## మణిపూర్ మహిళల ఆవేదన, ఆక్రందన

**– సాయిచందు,** ఏలూరు

ప్రతిఘటించే నోళ్ళన్ని పాలరాతి సమాధుల
కింద పూడ్చి పెట్టబడ్డాయి...
భరోసా ఇవ్వని.... బ్రతుకు భారంగా...
భద్రత లేని.... నేటి భారతం....
నెత్తురు ముద్రలతో ...
చింపిరి గుడ్డలు కట్టుకున్న మానవత్వం
ఇంకెక్కడ నా భారతంలో స్త్రీకి సంరక్షణ
బిక్క చచ్చిపోయిన మహిళా సంఘాలు...
సిగ్గుతో తలదించుకున్న ప్రభుత్వాలు...
కారు చీకట్లు కమ్ముకుని ఈశాన్యం భారంతో
ప్రపంచ నలుమూలలకు విస్తరించిన చీకటి
కోణాలు..
మారణ హోమంతో రాక్షసత్వంగా నిత్యాగ్ని
హోత్రముగా మనిషిని మనిషే బలి యాగంగా
నైవేద్యం
కళ్ళముందే క్రూరత్వ కాటుకు బలియైన
ఎందరో అభాగ్య అబలలు...
దిగ్భ్రాంతిలో నా దేశపు అక్కా చెల్లెళ్ళు
అడుగు బయటకు మోపగలరా?
పాపిష్టి లోకంలో ప్రతి ఒక్కరూ చోద్యం
చూస్తున్నారే తప్ప పట్టించుకున్న వారే లేరు...
అర్ధరాత్రి ఆడది నడి వీధిలో నడిచి రావడం కాదు
పట్టపగలే నగ్నంగా వికృత చేష్టల ఛీత్కారాలతో
పురవీధుల్లో ఊరేగింపులు...
ఈ వివక్షత రూపుమాపడానికి
ఎందరు మహాత్ములు పుట్టాలో....
"నా దేశం ఎప్పుడు బాగుపడుతుందో"...
నగ్నత్వం మనుషులకు కాదు నా భారత దేశానికి
విధి రాతలను మార్చి కాలగర్భంలో కరుడుగట్టిన
కర్కత్వంతో కాటువేసే కాల నాగులు అడుగడుగన
పుట్టగొడుగులుగా పుట్టుకొస్తున్నా...
ఎటుపోతుందీ మన సమాజం....
చెదలు పట్టిన మానత్వం మేలుకో...
ఎప్పుడు "మరో ప్రపంచాన్ని" తలపిస్తాయో...
శ్రీశ్రీ కలగన్న మరో "మహాప్రస్థానం" మొదలవుతుందో...

# ఉమ్మడి పౌరస్మృతి... పూర్వపరాలు

దేశంలో ఉమ్మడి పౌరస్మృతి అమలుపై 2020లో కేంద్ర ప్రభుత్వం 22వ లా కమిషన్‌ని నియమించింది. ఈ కమిషన్ గడువు 2023తో ముగిసినా ఆగస్టు 2024 వరకు గడువు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దీనికిముందే కేంద్ర ప్రభుత్వం 2016లో ఉమ్మడి పౌరస్మృతిపై 21లా కమిషన్‌ని నియమించింది. ఈ కమిషన్ తన అధ్యయనంలో ఉమ్మడి పౌరస్మృతి ఏర్పాటు వల్ల దేశంలో అనేక సమస్యలు ఏర్పడతాయని, కాబట్టి ఆలోచన విరమించాలని చెప్పింది. దీనితో మరల 22వ లా కమిషన్‌ని ప్రభుత్వం ఎందుకు ఏర్పాటు చేసినట్లు? ప్రస్తుతం 22వ లా కమిషన్‌కు ఇచ్చిన గడువుని కూడా ఎందుకు పొడిగించినట్లు? వంటి అంశాలు ప్రస్తుతం చర్చకు వస్తున్నాయి. అసలు ఉమ్మడి పౌరస్మృతి అంటే ఏమిటి? దీనిపై రాజ్యాంగంలో ఏముంది? ప్రస్తుతం దేశంలో ఏం జరుగుతోంది? వంటి కొన్ని అంశాలైనా మనం తెలుసుకోవటం అవసరం.

**ఉమ్మడి పౌరస్మృతి అంటే ఏమిటి?**

భిన్న సంస్కృతి, మతాలకు అతీతంగా దేశంలో ప్రజలందరికీ ఒకే విధమైన చట్టాలు రూపొందించడమే ఉమ్మడి పౌరస్మృతి. అయితే భారత దేశం భిన్న మతాలు, జాతులు, తెగలు, కులాలు, సాంప్రదాయాలు కలగలిసిన వైవిధ్యభరితమైన దేశం. కనుక భారత దేశంలో ఉమ్మడి పౌరస్మృతి రూపొందించడం తేలికకాదు.

భారతదేశంలో క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, సివిల్ ప్రొసీజర్ కోడ్ అన్నీ కూడా ఎవరికీ మినహాయింపు లేకుండా వర్తిస్తాయి. అయితే దేశమంతా ఒకటిగా లేనివి కుటుంబ చట్టాలు మాత్రమే. అవి వివాహం, విడాకులు, దత్తత, వారసత్వం. ఈ నాలుగు ప్రధాన అంశాలు మత విశ్వాసాలతో ముడిపడి ఉన్నాయి.

దేశంలో అనేక మతాలు, మత విశ్వాసాలు ఉన్నాయి. ఒకే మతంలో కూడా అనేక పద్ధతుల్లో పెళ్లి చేసుకుంటున్నారు. ఉదా: హిందూ మతంలో 7 పద్ధతుల్లో వివాహాలు చేసుకోవచ్చునని పెద్దలు చెబుతారు. కనుక ఒకే చట్టం ఉండటం అనేది ఈ అంశాల్లో సాధ్యం కాదు. దీనిపై ఏకాభిప్రాయం సాధించడానికి ప్రశాంత వాతావరణం లో అందరితో చర్చించి అమలు కోసం పూనుకోవాలని రాజ్యాంగం కూడా నిర్దేశించింది. అందుకనే ఈ ఉమ్మడి పౌరస్మృతిని రాజ్యాంగంలో ఆదేశ సూత్రాల్లో చేర్చారు.

**21 లా కమిషన్ ఏం చెప్పింది?**

21వ లా కమిషన్ దేశంలో 77 వేల పిటిషన్స్‌ను తీసుకుంది. అనేక సంస్థల మతాధికారులను, కుల పెద్దలను, న్యాయనిపుణులు కలిసి వారి అభిప్రాయాలను క్రోడీకరించి నివేదిక ఇచ్చింది.

దేశంలో ఉన్న సామాజిక గ్రూపులు, మతాలు, కులాలు తెగలు, జాతుల్లో ఉన్న ఆచారాలన్నింటినీ అధ్యయనం చేసి ఆ,యా కులాల్లో, మతాల్లో, సామాజిక సమూహాల్లో స్త్రీ, పురుష అసమానతలు పోయేలాగా చట్టాలను సంస్కరించాలి. గిరిజనులను ఈ చట్టం నుండి మినహాయించాలి. ఐక్యంగా ఉండడానికి ఉమ్మడి పౌరస్మృతే పరిష్కారం కాదు. ఒకే చట్టం ప్రజల మధ్య ఐక్యతను తీసుకురాదు... అని కమిషన్ చెబుతూనే కొన్ని సమస్యల పరిష్కారానికి ఒక యాక్షన్ ప్లాన్ కూడా చెప్పింది. ఏ పద్ధతిలో పెళ్లి జరిగినా ఆ పెళ్లిని రిజిస్టర్ చేయాలి. పెళ్లికి కనీస వయసు దేశం మొత్తం మీద ఒక్కటే ఉండాలి. స్పెషల్ మ్యారేజ్ యాక్ట్ లో 30 రోజుల నోటీస్ అనేది రద్దు చేయాలి. ఇవన్నీ చెబుతూనే ప్రస్తుత పరిస్థితుల్లో ఉమ్మడి పౌరస్మృతి తీసుకురావడం మంచిది కాదు అని ఖరాకండిగా కమిషన్ చెప్పింది.

**22వ లా కమిషన్**

2020లో 22వ లా కమిషన్‌ను నియమించారు. ఈ కమిషన్ నియమించేటప్పుడు 21వ లా కమీషన్ సిఫార్సులను ఆమోదిం చింది, లేనిది కూడా చెప్పకుండానే కొత్త కమీషన్‌ను ఏర్పాటు చేసారు. వాస్తవానికి ఈ కమీషన్ పదవీకాలం మే 23తో పూర్తయింది. కాని గడువు ముగియడానికి ఒకరోజు ముందు కమీషన్ గడువు ఆగస్టు 2024 దాకా పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

21వ లా కమిషన్ సిఫార్సులను పరిశీలించకుండా, 22వ లా కమిషన్ వేసి గడువు ముగిసినా సమయాన్ని పొడిగించడమంటే రేపు పార్లమెంటు ఎన్నికల వరకు దీనిని ప్రధాన ఆయుధంగా చేసి, ప్రజల మధ్య మనోభావాన్ని రగల్చడమే ఎత్తుగడగా కనిపిస్తున్నది. లేకుంటే యూసీసీకి అనుకూలమా? వ్యతిరేకమా? అనే ప్రశ్న సాక్షాత్తు కేంద్ర ప్రభుత్వమే వేయడం పలు అనుమానాలకు తావిస్తున్నది. యూసీసీలో స్త్రీ, పురుషుల మధ్య సమానత్వం ప్రధానమా? కాదా? అనే దానిపై ఎలాంటి స్పష్టత లేదు. ఇదేదో రెండు మతాల మధ్య ఘర్షణగా ప్రజల దృష్టి మరల్చి ఉమ్మడి పౌరస్మృతి చట్టం చేయాలని భావించడం అత్యంత ప్రమాదకరం. అసలు 22వ లా కమీషన్ గడువు పొడిగింపులోనే ఏదో కుట్ర దాగివుంది.

**ఇప్పుడే ఎందుకు?**

2024లో సార్వత్రిక ఎన్నికలు రాబోతున్నాయి. ఎన్నికల్లో గెలవాలంటే ప్రజలకు గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్ని అమలు చేయాలి. ప్రజలందరికీ విద్య, వైద్యం అందుబాటులోకి తేవాలి. కొత్త ప్రాజెక్టులు, కొత్త కంపెనీలు స్థాపించాలి. అందరికీ ఉపాధి కల్పించాలి. ప్రజలందరికీ మేలు కలిగించే రీతిలో పాలన ఉండాలి. అప్పుడే ప్రస్తుత పాలకులను తిరిగి ఎన్నుకునే అవకాశాలుంటాయి. ప్రజా సమస్యలు పరిష్కరించి తిరిగి ఎన్నికల్లో గెలవాలి అనుకునే దానికంటే మనోభావాలను రెచ్చగొట్టి మతాల మధ్య విభేదాలను సృష్టించి గెలవటమే తేలిక అనే పద్ధతిలోకి ఈరోజు పాలకులు వచ్చిన తర్వాత, దానికి కావాల్సిన రకరకాల వ్యూహాలు, ఎత్తుగడలు అమలు చేస్తుంటారు. దానిలో భాగంగానే దీన్ని కూడా చూడాలి.

**స్త్రీ, పురుష సమానత్వం**

స్త్రీ, పురుష సమానత్వం గురించి ముందు మాట్లాడుకోకుండా, ఉమ్మడి పౌరస్మృతి గురించి మాట్లాడుకుంటే ఏమి ఉపయోగం లేదు.. రెండవది, రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లో యూనిఫామ్ సివిల్ కోడ్ ఒక్కటే కాదు... ఆర్థిక సమానత్వం తగ్గించాలని, అందరికీ చదువు అందుబాటులోకి రావాలని, ప్రాంతాల మధ్య అసమానతలు తగ్గించాలని, సామాజిక న్యాయం సాధించాలని, దేశం మొత్తం అందరికీ సంపద వృద్ధి కావాలని కూడా ఉంది. మరి వీటి గురించి మాట్లాడకుండా ఒక్క ఉమ్మడి పౌరస్మృతి మీద మాత్రమే మాట్లాడుకోవడం అంటేనే దీనిలో పెద్ద రాజకీయం ఉంది. ఏ మతంలో ఉన్నా స్త్రీలపై లైంగిక దాడి, వివక్షత ఉంది కదా. ఆ వివక్షతను రూపుమాపటానికి మొదట చిత్తశుద్ధితో కృషి చేయాలి. అలాగే యుసిసి అనేది ఒక లౌకిక సమస్యగా చూడాలి. ఉమ్మడి పౌరస్మృతి అనేది ఒక లౌకిక భావనగా ఉండాలి. ఈ దృక్పథంతో ఉమ్మడి పౌరస్మృతి ఉండాలి తప్ప కొన్ని మతాలను టార్గెట్ చేసేదిగా ఉండరాదు.

**ఒకే చట్టం....**

ఒకే దేశం, ఒకే చట్టం, ఒకే పాలన ఉండాలని చెబుతూ ఉన్నారు. దీనిమీద మీకు అంగీకారమా? కాదా? అని ప్రశ్నిస్తున్నారు. ఒకే చట్టం ఉండాలనే వాదన ప్రకారం వివాహ విషయంలో మతాలతో నిమిత్తం లేకుండా దేశమంతా ఒకే పద్ధతి అనుసరించడం సాధ్యమవుతుందా? దక్షిణాది రాష్ట్రాల్లో ఒక రకమైన వివాహ పద్ధతులు, ఉత్తరాది రాష్ట్రాల్లో వేరొక రకమైన పద్ధతులు, గిరిజన తెగలలో మరో రకమైన పద్ధతులు ఉన్నాయి. అలాగే వీటన్నిటినీ ఒక దగ్గరికు తెచ్చి నెమ్మదిగా మతం, నమ్మకాలు, మూఢ విశ్వాసాల పరిధిలో నుండి బయటికి తీసుకొచ్చి ఒకే విధానంలోకి మార్చాలని సుప్రీం కోర్టు చెప్పింది. అందరికీ అంగీకారమయ్యే పద్ధతిలో చేయాలంటే ఈ బిల్లు స్వచ్ఛందంగా అందరూ అంగీకరించేటట్లు ఉండాలి. అందువల్ల వివాహ చట్టాలు బలవంతంగా రుద్దడం సాధ్యం కాదు.

భారత దేశం లాంటి విభిన్న వైరుధ్యాలు ఉన్న దేశంలో కుటుంబ చట్టాలు ఒకటే ఉండటం సాధ్యం కాదని తెలిసినా... రాజ్యాంగం ఫెడరల్, సామ్యవాద, లౌకిక భావాల పునాదులపై ఏర్పడిందని తెలిసినా... ఒకే దేశం, ఒకే చట్టం, ఒకే మతం అని చెప్పడాన్ని ఏ విధంగా చూడాలి? ఈరోజు ఒకే మతాన్ని అనుసరిస్తున్న దేశాలు ఉన్మాదం, ఉగ్రవాదం కారణంగా ప్రతిరోజు ఎలా చస్తూ బతుకుతున్నాయో అనుభవాలు తెలిసిన తర్వాత కూడా ఇలాంటి చర్చ జరగటం దేశానికి మంచిది కాదు. మనం భారతీయులం, ఏ మతమైనా మనమంతా ఒక్కటే అనే సమైక్యతా భావాన్ని కాపాడుకునే వైపు నిలబడాలి. మతసామరస్యాన్ని, దేశ సమైక్యతను, లౌకికవాద భావజాలాన్ని నిరంతరం కంటికి రెప్పలా కాపాడుకోవడం మన బాధ్యతగా ఉండాలి. ఈ దేశ పౌరులందరి యొక్క ప్రధాన కర్తవ్యం ప్రస్తుతం ఇదే.

**(ప్రజాశక్తి సౌజన్యంతో)**

# మారని సమాజం

– దాసరి మునెయ్య
నారాయణవనం, తిరుపతి

మనిషి బుట్టి వేల యేళ్ళు
మాట బుట్టి వేల యేండ్లు
మా.. గుడిసెకు రా..కపోయె.
చదువులమ్మ ఇన్నినాళ్ళు..
మారని. ఓ.. సమాజమా!
మనిషిగ మముచూడరమ్మ!
అక్షరాలు నేర్పి మమ్ము
అవని పైన నిలుపరమ్మా !!
వాల్మీకీ, వ్యాసులంతా..
విరచించిన గ్రంథాలను
ముట్టనీక మమ్ములనూ...
మూర్ఖులుగా మలిచారు.
విలువిద్యలు నేర్పలేదు..
విజ్ఞానం పంచలేదు..
గురువిచ్చిన ఆజ్ఞమేర
విరిచిచ్చాం బొటనవేలు.....
// మారని //
బడులు మాకు దూరమాయె
బతుకంతా చీకటాయే.
చదువంటే సంతకమని
సరిపెట్టిన జీవితాలు...
కొండలలో, కోనలలో
వాగులలో, వంకలలో
చెదిరిన మా బతుకులకు
చదువు లేక నలిగిపోయే...?మారని ?
పదవులలో, పదములలో
కథలలోన కావ్యమందు
మీచరితలు ముందు రాసి
మాచరితను మూసివేస్తే..
మేమెప్పుడు మారాలి!
మేమెప్పుడు ఎదగాలి.
ప్రశ్నించే గొంతుకులై
ప్రజలముందు నడవాలి
//మనిషి బుట్టి//

# యుటియఫ్ ప్రాతినిధ్యాలు

**పాఠశాల విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలపై యుటియఫ్ రాష్ట్ర కమిటీ జూలై నెలలో పాఠశాల విద్యాశాఖ మంత్రి, అధికారులు మరియు ఇతర శాఖల అధికారులతో పలు ప్రాతినిధ్యాలు చేయటం జరిగింది.**

**02.07.2023**

ఉపాధ్యాయులకు సంబంధించి సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ సమస్యలపై ముఖ్య కార్య నిర్వహణాధికారి డా॥ వై.ఎస్.ఆర్.ఆరోగ్యశ్రీ ట్రస్ట్, మంగళగిరి వారికి జూలై 2న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

1. మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులలో ఏమైనా లోపాలు ఉంటే వెంటనే సంబంధిత ఉపాధ్యాయులకు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందించవలసిందిగా కోరుచున్నాము. అలాగే ఏమైనా లోపాలు ఉంటే వెంటనే సంబంధిత డిడిఓ లాగిన్‌కి రిమార్కులను పంపించవలసిందిగా కోరుతున్నాము.
2. కరోనా సందర్భంగా అప్లయ్ చేసుకున్న మెడికల్ బిల్స్ వెంటనే మంజూరు చేయాలి.
3. ఎయిడెడ్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ఇహెచ్ఎస్ కార్డులు మంజూరు చేయాలి.
4. మున్సిపల్ టీచర్ల డిడిఓ లాగిన్ సమస్య పరిష్కరించాలి.

**12.07.2023**

ఇటీవల ముగిసిన సాధారణ బదిలీల తర్వాత జిల్లాలలో వందలాది సిఫారసు బదిలీలు అమలు జరుగుతున్నాయి. సిఫారసు బదిలీలు అనుమతించిన కారణంగా మొత్తం బదిలీల ప్రక్రియకు విఘాతం కలుగుతున్నది.

సాంకేతిక కారణాల పేరుతో బదిలీలలో అన్యాయానికి గురైన వారికి ఇప్పటికీ ప్లేసులు కేటాయించకపోగా, సిఫారసు బదిలీలపై వచ్చిన వారికి మాత్రం జిల్లా విద్యా శాఖాధికారులు అగమేఘాలమీద ప్లేసులు కేటాయిస్తున్నారు. బదిలీలలో అన్యాయానికి గురైన వారికి నిబంధనల పేరుతో జిల్లాలో చిట్టచివరి స్థానాలు కేటాయిస్తుండగా సిఫారసు బదిలీల వారికి మాత్రం బ్లాక్ చేసిన వేకెన్సీలు సైతం ఓపెన్ చేసి ప్లేసులు కేటాయిస్తున్నారు. ఇది ఉపాధ్యాయుల పట్ల అవలంభిస్తున్న ద్వంద్వ వైఖరిగా భావిస్తున్నాం. దీనివలన సాధారణ ఉపాధ్యాయుడికి తీవ్ర నష్టం కలుగుతున్నది.

కాబట్టి సిఫారసు బదిలీలను వెంటనే నిలుపుదల చేయాలని కోరుతూ కమీషనర్ & డైరక్టర్ పాఠశాల విద్య వారికి జూలై 12న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**12.07.2023**

బదిలీలు ముగిసి నెల రోజులు గడిచినప్పటికీ ఇప్పటికీ కేడర్ స్ట్రెంత్ నిర్ధారించని కారణంగా సుమారు 50వేలమంది ఉపాధ్యాయులకు జూన్ నెల జీతాలు అందని పరిస్థితి ఏర్పడింది.

162 మండలాలలో ఎంఇఓ-1 పోస్టులు ఖాళీగా వున్నవి. ఈ మండలాలలో ఎవరి జీత భత్యాలు డ్రా చేయాలో ఉత్తర్వులు ఇవ్వవలసి ఉంది. అట్లే హెడ్మాస్టర్ పోస్టు తొలగించిన పాఠశాలలకు డ్రాయింగ్ అధికారులను కేటాయించకపోవడం, కొత్తగా హెడ్మాస్టర్ పోస్టు మంజూరు చేసిన తర్వాత డిడిఓ నంబర్ కేటాయించక పోవడం, పిఇ టీచర్లకు పోస్టులు కేటాయించకపోవడం, సర్దుబాటుకు గురై కొత్త పాఠశాలల్లో చేరిన ఉపాధ్యాయులకు కేడర్ స్ట్రెంత్ నిర్ధారించకపోవడం కారణంగా జీత భత్యాలు చెల్లించలేదు. త్వరితగతిన చర్యలు తీసుకోకపోతే జూలై నెల జీతాలు కూడా క్లయిమ్ చేసే అవకాశం లేదు.

కాబట్టి ఉపాధ్యాయుల జీత భత్యాలు చెల్లించేలాగన తగిన చర్యలు వెంటనే చేపట్టాలని కోరుతూ కమీషనర్ & డైరక్టర్ పాఠశాల విద్య వారికి జూలై 12న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**13.07.2023**

గిరిజన ప్రాథమిక పాఠశాలల్లో స్థానిక గిరిజన మాతృబాష అభివృద్ధికి బాషా వాలంటీర్లను రూ.5000/-ల వేతనంతో నియమిస్తున్నారు. కాని, గడిచిన విద్యా సంవత్సరంలో బాషా వాలంటీర్లను రెన్యువల్ చేసియుండ లేదు. అలాగే 2020-21 విద్యా సంవత్సరానికి సంబంధించి బకాయిలు నిధులు లేని కారణంగా కొన్ని ఐటిడిఏలలో చెల్లించుట లేదు.

2023-24 విద్యా సం॥లో బాషావాలంటీర్ల నియామించుకునే విధంగా గిరిజన విద్యాశాఖకు తగు ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా కోరుతూ జూలై 13న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**13.07.2023**

2023 జూన్ నెలలో సాధారణ బదిలీలు, ప్రమోషన్లు నిర్వహించారు. అలాగే అంతర్‌జిల్లాల స్పౌజ్ మరియు మ్యూచువల్ బదిలీలు గతంలో నిర్వహించి యున్నారు. సాధారణ అంతర్‌జిల్లాల బదిలీలు నిర్వహించక పోవడం వల్ల చాలామంది ఉపాధ్యాయులు తమ స్వంత జిల్లాలకు రాలేక ఇబ్బందులకు గురౌవుతున్నారు.

కావున సాధారణ అంతర్‌జిల్లా ఉపాధ్యాయుల బదిలీలను నిర్వహించడానికి తగు ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా కోరుతూ ప్రభుత్వ ముఖ్యకార్యదర్శికి జూలై 13న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**13.07.2023**

2008 డిఎస్‌సిలో సెలెక్ట్ కాబడి 30:70 విధానంలో నష్టపోయిన 2193మంది అభ్యర్థులను మినిమమ్ టైమ్ స్కేల్ ఉపాధ్యాయులుగా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇటీవల గౌరవ హైకోర్టు వారు అట్టి ఉపాధ్యాయులను పాఠశాల విద్యాశాఖలోని ఖాళీ పోస్టులలో నియామకం చేయాలని పై '2'వ సూచికలోని ఆదేశాలు ఇచ్చియున్నారు.

2008 డిఎస్‌సిలో సెలెక్ట్ కాబడినప్పటికీ మారిన ప్రభుత్వ నిబంధనల వల్ల ఉపాధ్యాయ ఉద్యోగం పొందలేకపోయిన వారు పై 2193తో బాటు ఇంకనూ ఉన్నారు. కావున వారందరికీ గౌరవ హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం పాఠశాల విద్యాశాఖలోని ఖాళీ పోస్టులలో నియామకం కల్పించవలసి ఉన్నది.

కావున, గౌరవ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం సదరు 2008 డిఎస్‌సి సెలెక్ట్ అయి మినిమమ్ టైమ్ స్కేల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరినీ పాఠశాల విద్యాశాఖలో ప్రస్తుతం ఖాళీగా వున్న ఉపాధ్యాయ పోస్టులలో రెగ్యులర్ ప్రాతిపదికన నియామకం చేయవలసిందిగా కోరుతూ ప్రభుత్వ ముఖ్యకార్యదర్శికి జూలై 13న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**13.07.2023**

రాష్ట్ర విభజన నాటికి 5 సం॥లు పూర్తి అయిన వారికి మాత్రమే కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తున్నట్లు రాష్ట్ర కేబినెట్‌లో నిర్ణయం చేసినట్లు వార్తలు వచ్చాయి. రెగ్యులర్ ఉద్యోగులులాగా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పూర్తి సమయం పనిచేస్తున్నారు.

కావున రాష్ట్ర విభజన నాటికి అనగా 2014 జూన్ 2 నాటికి ఉద్యోగంలో వున్న కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని, విద్యాశాఖలో సిఆర్‌టిలుగా పనిచేస్తున్న వారికి మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికి మినిమం టైంస్కేల్ మంజూరు చేయవలసినదిగా కోరుతూ ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి వారికి జూలై 13న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**13.07.2023**

రాష్ట్రంలో పిల్లలకు, మహిళలకు పోషక ఆహారాన్ని అందించడానికి అంగన్‌వాడీ వర్కర్స్, ఆయాలు విశేష కృషి చేస్తున్న విషయం తమకు తెలిసినదే. పోషక ఆహారాన్ని అందించడంతో పాటు, విద్యార్ధులకు ప్రాథమిక స్థాయి విద్యను అందిస్తున్నారు. కాని వీరికి ఇస్తున్న జీతం కనీస వేతన చట్టాని కంటే తక్కువుగా వున్నాయి. వర్కర్స్ రూ.11,500/-లు; సహాయకులకు రూ.7000/-లు మాత్రమే ఇస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణా రాష్ట్రంకంటే అదనంగా ఒక వేయి రూపాయలు పెంచుతామని చెప్పిన ఆ హామీ మేరకు వర్కర్స్‌కు రూ.14,650/-లు; సహాయకులకు రూ.8800/-లు చెల్లించే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి వారికి జూలై 13న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**25.07.2023**

ఉపాధ్యాయులు ఎవరు ర్యాలీలు, ధర్నాలలో పాల్గొనరాదని, పాల్గొన్నవారిపై సిసిఏ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకుంటామంటూ కడప జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేసియున్నారు. ఈ ఉత్తర్వులు జారీచేసిన విధానం సందేహాస్పదంగా ఉన్నవి. అంతేగాక, ఈ విధమైన ఉత్తర్వులు జారీ చేయడం, వివిధ సమస్యలపై ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు శాంతి యుతంగా తమ ఆందోళనను తెలియజేసే ప్రజాస్వామిక హక్కును కాలరాయడమే అవుతుంది.

ఏవేని సంఘటనలు జరిగియుంటే ముందుగా ఉపాధ్యాయ సంఘాలను పిలిచి చర్చించి నిర్ణయం తీసుకోవచ్చు. కాని, అటువంటి చర్యలు ఏవీ లేకపోగా ఈ విధమైన ఏకపక్ష ఉత్తర్వులు ఇవ్వడం సమంజసం కాదని, కడప జిల్లా విద్యాశాఖాధికారి తాను ఇచ్చిన అసంబద్ధ ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని ఆదేశించవలసిందిగా కోరుతూ పాఠశాల విద్య ముఖ్యకార్యదర్శికి జూలై 25న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**25.07.2023**

విజయనగరం జిల్లా, కొత్తవలస మండలం, మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల రామలింగాపురంలో పనిచేయుచున్న ఇ.సౌల్‌రాజు ఎస్‌జిటి వారి సర్వీస్ రిజిస్టర్‌ను ఉద్దేశ్య పూర్వకంగా దాచిపెట్టి 3 సం॥ల పాటు వార్షిక ఇంక్రిమెంట్లు నిలిపివేసి కక్షపూరితంగా వ్యవహరించిన కొత్తవలస మండలం ఎంఇఓ శ్రీమతి జి.శ్రీదేవి గారిపై చర్యలు తీసుకోవాలని విజయనగరం జిల్లా శాఖ చేసిన ఫిర్యాదుమేరకు విశాఖపట్నం ప్రాంతీయ విద్యా సంచాలకులు విచారణ చేపట్టిన 9 అంశాలలో 5 అంశాలు నిరూపణ అయినవని, ఒక అంశం పాక్షికంగా నిరూపణ అయిందని పై ఉత్తర్వులలో పేర్కొనుట జరిగింది.

కొత్తవలస మండల విద్యాశాఖాధికారిణికి వ్యతిరేకంగా అనేక అంశములు రుజువు అయినప్పటికి సెన్సూర్ మాత్రమే విధిస్తూ ప్రాంతీయ విద్యా సంచాలకులు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. సదరు విద్యాశాఖాధికారిణి జి.శ్రీదేవి గారిని అదే మండలంలో కొనసాగిస్తూ ఉన్నారు. ఆమె ఇప్పటికీ అదే కక్షపూరిత ధోరణితో ఉపాధ్యాయుల పట్ల వ్యవహరించడం జరుగుతున్నది.

కాబట్టి కొత్తవలస ఎంఇఓ జి.శ్రీదేవి గారిపై కఠిన చర్యలు తీసుకోవలసిందిగా మరియు తక్షణమే వారిని మండల విద్యాశాఖాధికారి బాధ్యతలనుండి తప్పించి వేరొక మండల విద్యాశాఖాధికారిని కొత్తవలస ఎంఇఓగా నియమించుటకు తగు ఆదేశములు జారీచేయవలసిందిగా కోరుతూ పాఠశాల విద్య ముఖ్యకార్యదర్శికి జూలై 25న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**25.07.2023**

బాపట్ల జిల్లా, కర్లపాలెం మండలంలో యారంవారిపాలెం, పేరలిపాడు, పేరలీ, వాడపాలెం, చింతాయపాలెం, యాజలి, దమ్మనివారిపాలెం గ్రామాలలో ఉన్న 8 ఎయిడెడ్ పాఠశాలలను, ఉపాధ్యాయులను ప్రభుత్వపరం చేయుట జరిగింది. అయితే సదరు పాఠశాలల్లో ఉపాధ్యాయులను ప్రభుత్వ పరంగా నియమించే పని జరుగలేదు. ఈ కారణంగా విద్యార్ధులు ఉన్నప్పటికి పాఠశాలలన్ని మూతబడుతున్నవి.

పాఠశాల విద్యాశాఖ వారు తక్షణమే జోక్యం చేసుకుని సదరు 8 పాఠశాలలను ప్రభుత్వ పాఠశాలలుగా గుర్తించి ఉపాధ్యా యులను నియమించి సదరు విద్యార్ధులకు ప్రభుత్వ విద్యను అందించే చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శికి జూలై 25న ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

# ప్రశ్నోత్తరాలు

నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్
Mail ID : ikyopadhyaya1975@gmail.com

**ప్రశ్న** : చైల్డ్‌కేర్ లీవు సర్వీసు మొత్తంలో ఎప్పుడైనా వాడుకోవచ్చు అంటున్నారు. వాస్తమేనా?

**– శ్రీనివాసరావు,** ఒంగోలు

**జవాబు** : అవును. జిఓ ఎంఎస్ నం199, తేది.19.10. 2022 ప్రకారం సర్వీస్ మొత్తంలో ఎప్పుడైనా వాడు కోవచ్చు. అయితే జిఓ ఎంఎస్ నం.132; తేదీ.8.3.2022 ప్రకారం పిల్లలకు 18 సం॥లోపు అనే నిబంధన కొనసాగుతుంది.

**ప్రశ్న** : 2 సం॥ల జీత నష్టపు సెలవుకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేసారు. ఆ 2 సం॥ల కాలానికి సంపాధిత సెలవు జమచేస్తారా?

**– ఐ.పవన్‌కుమార్,** విజయనగరం

**జవాబు** : పనిచేసిన కాలానికి మాత్రమే సంపాధిత సెలవు వర్తిస్తుంది.

**ప్రశ్న** : ఒక పాఠశాలలో బాగా చదివే విద్యార్థులను ఒక సెక్షన్, డల్ స్టూడెంట్స్‌ను వేరొక సెక్షన్ చేసారు. ఇద్దరు టీచర్లు ఉంటే సీనియర్‌కు ప్రాధాన్యత ఇవ్వాలా?

**– అజయ్‌కుమార్,** పార్వతీపురం

**జవాబు** : విద్యార్థులను ఆ విధంగా సెక్షన్‌లు చేయడం సరియైనది కాదు. చదివే వారితో బాటు గత స్టూడెంట్స్ ను కూడా కలిపి కూర్చోబెట్టాలి. అదే విధంగా ప్రధానోపాధ్యాయులు ఇరువురు ఉపాధ్యాయులతో సంప్రదించి వారికి సెక్షన్ కేటాయింపు చేయవలసి ఉంటుంది.

**ప్రశ్న** : నేను 1992 నుండి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ 2013లో స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందాను. 12 సం॥ల స్కేలు పొందాలంటే డిపార్ట్ మెంట్ టెస్టులు పాస్‌కావాలా?

**– ఎం.నాగేశ్వరరావు,** కాకినాడ

**జవాబు** : అవును. మీరు స్కూల్ అసిస్టెంట్ కేడర్‌లో 12 సం॥ల స్కేలు అంటే ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయ పోస్టు యొక్క స్కేలు. అది మీకు రెండవ ప్రమోషన్ పోస్టు అవుతుంది. కావున మీరు తప్పక డిపార్ట్‌మెంట్ టెస్టులు పాస్ కావలసి ఉంటుంది.

**ప్రశ్న** : జూలై 31లోపు ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేయకపోతే ఏమి జరుగుతుంది?

**– బి.శ్రీనునాయక్,** కడప

**జవాబు** : ఆదాయపు పన్ను శాఖ వారు విధించే అపరాధ రుసుము చెల్లించాల్సి వస్తుంది.

**ప్రశ్న** : ఒక విద్యార్థిని పాఠశాలలో చేరేటప్పుడు రికార్డు షీటు లేకుండా నేరుగా 5వ తరగతిలో చేర్చుకోవచ్చా?

**– జానకి కృష్ణవేణి,** నెల్లూరు

**జవాబు** : చేర్చుకోవచ్చు. 8వ తరగతి వరకు వారి వయసు ఆధారంగా నేరుగా చేర్చుకోవచ్చు.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయునికి జూలై 18 నుండి 12 సం॥ స్కేలు మంజూరు చేయవలసి వుంది. ఆమె జూలై 8 నుండి జూలై 29వరకు మదింపు సెలవులో ఉన్నారు. ఆమెకు 12 సం॥ల స్కేలు ఎప్పటి నుండి మంజూరు చేయాలి?

**– పి.శివవర్మ,** విజయనగరం

**జవాబు** : ఉద్యోగికి సెలవు కాలపు జీతం అంటే సెలవు ముందు రోజు ఉన్న వేతనం ప్రకారమే చెల్లించవలసి వుంటుంది. ఆమెకు 12 సం॥ల స్కేలు 18వ తేదీ నుండి మంజూరు చేస్తూ ఆర్థిక ప్రయోజనం జులై 30 నుండి మంజూరు చేయవలసి వుంటుంది.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు ఇంకా 10 నెలల సర్వీసు ఉండగా మరణించారు. వారి భార్యకు కుటుంబ పెన్షన్ ఎలా చెల్లిస్తారు?

**– శ్రీనివాసు,** నిజాంపట్నం

**జవాబు** : జీవో ఎంఎస్ నెంబర్. 2, తేదీ:17.01.2022 ప్రకారం సర్వీస్‌లో ఉండగా చనిపోయిన వారి భార్య / భర్తకు కుటుంబ పెన్షన్ ఆ ఉపాధ్యాయుడు చనిపోయిన తేదీ నుండి 10 సం॥లు లేదా ఉపాధ్యాయునికి 67 సం॥ల వయస్సు వచ్చేవరకు ఏది ముందు అయితే అంతవరకు ఉద్యోగ విరమణ చేస్తే వచ్చే పెన్షన్ చెల్లిస్తారు. ఆ తర్వాత చివరి వేతనంలో 30% కుటుంబ పెన్షన్‌గా చెల్లిస్తారు.

**ప్రశ్న** : 24 సం॥ల స్కేలు తీసుకొని పదోన్నతి పొందిన ఉపాధ్యాయుడికి నార్మల్ ఇంక్రిమెంట్ తేదీ కొనసాగుతుందా?

**– పి.జనార్ధన్,** నెల్లూరు

**జవాబు** : కొనసాగుతుంది.

## ఐక్యఉపాధ్యాయ పత్రిక చందా రేట్లు

| | | |
|---|---|---|
| సంవత్సరం చందా | రూ. | 200.00 |
| 2 సం॥ల చందా | రూ. | 375.00 |
| అర్థ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 850.00 |

# పిల్లల గురించి...

సి.వి.కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక

పిల్లల స్వభావం గురించి చదువుల గురించి ఎందరో విద్యావేత్తలు, తత్వవేత్తలు, శాస్త్రవేత్తలు చెప్పిన విలువైన మాటలు వాటి విశ్లేషణలు.

**పెద్దల ప్రపంచం – పిల్లల ప్రపంచం:**

పిల్లల ప్రపంచం చాలా పెద్దది. పెద్దల ప్రపంచం చాలా చిన్నది. పెద్దలు మొదట ఈ ప్రపంచాన్ని జీవులు నిర్జీవులు అని విభజిస్తారు. కానీ పిల్లల దృష్టిలో అన్ని జీవులే. తరవాత చెట్లు, జంతువులు, పక్షులు, మనుషులు అంటూ మనుషులను అన్ని ప్రాణుల నుండి వేరు చేస్తారు. మళ్లీ ఆ మనుషుల్ని మతం, కులం, ప్రాంతాల తేడాలతో విభజించుకుంటారు. అంతటితో ఆగరు. నేను నా కుటుంబం నా ఊరు అంటూ మళ్ళీ విభజించు కుంటూ పోతారు. పిల్లలకు సమస్తము ఒకటే. అందుకే పిల్లల ప్రపంచం చాలా పెద్దది. పెద్దల ప్రపంచం చాలా చిన్నది.

**పిల్లల ఆత్మాభిమానం:**

ప్రతి పిల్లవాడికి వాడిది అంటూ ఒక ప్రపంచం ఉంటుంది. ఆ ప్రపంచానికి తాను మహారాజు. ఆ మహారాజుకు ఉన్న సంపద ఒక్కటే. అది ఆత్మాభిమానం. దాన్ని దెబ్బతీస్తే సహించలేడు. ఆ తర్వాత నువ్వు ఏమి చెప్పినా వాళ్ళ బుర్రలకు ఎక్కదు. పిల్లల ఆత్మాభిమానం దెబ్బతీసి పెద్దలు, టీచర్లు దాన్ని మరిచిపోవచ్చు. కానీ పిల్లలు లోపల కుతకుతా ఉడికిపోతుంటారు. స్వేచ్ఛ కోసం పోరాటం మొదలవుతుంది. టీచర్లు చెప్పే పాఠాలు, పెద్దలు చెప్పే మాటలు వింటున్నట్లు నేర్చుకుంటున్నట్లు నటిస్తూ ఉంటారు. పెద్దల ప్రపంచానికి ఈ పిల్లలు క్రమంగా దూరంగా జరిగి పోతుంటారు. ఇదే తరతరాలుగా వస్తున్న చరిత్ర. తరాల అంతరాలకు అసలు మూల కారణం ఇదే.

**అందరి గుడి – అందరి మతం:**

అన్ని మతాలవారు అన్ని దేశాల వారు అన్ని జాతుల వారు వెళుతున్న గుడి ఒక్కటే. అది బడి. అన్ని జాతుల వారు అన్ని దేశాల వారు ఆచరిస్తున్న మతం ఒక్కటే. ఇది శాస్త్ర జ్ఞానం.

**చర్యకు ప్రతి చర్య:**

పిల్లల్ని నిర్బంధించినప్పుడు స్వేచ్ఛ కోసం పెనుగులాడుతారు. స్వేచ్ఛగా వదిలినప్పుడు విధ్వంసం సృష్టిస్తారు. అంటే ఆ స్వేచ్ఛలో వారికి ఆనందం లేదని అర్థం. దాన్ని అడ్డుకోవాలి. పిల్లలు సమాజంలో బ్రతుకుతున్నారు. బ్రతకాలి. ఇతరులకు బాధ కలిగిస్తున్నప్పుడు చర్యకు ప్రతి చర్య ఉంటుందని వాళ్ళు తెలుసు కోవాలి. ఇది వెంటనే జరిగిపోవాలి అయితే అది నీతులు చెప్పడం గాను శారీరకంగా దండించిన దండనగాను ఉండ కూడదు.

**పిల్లల స్పందనలు:**

పిల్లలు ప్రతిక్షణం స్పందిస్తూ ఉంటారు. మన కళ్ళల్లో కనిపించే భావాలు అయస్కాంత తరంగాల చుట్టూ వ్యాపిస్తాయి. క్లాస్ రూమ్‌లో టీచర్ కన్నుల్లో ముఖంలో కనిపించే భావాలను బట్టి పిల్లల స్పందనలు ఉంటాయి. పుస్తకంలో ఒక కథ చదువుతూ మనం ఎలా స్పందిస్తూ ఉంటామో క్లాస్ రూమ్‌లో పిల్లలకు ఎదురుగా కనిపించే సజీవమైన టీచర్ అనే పుస్తకాన్ని ప్రతిక్షణం చూస్తూ చదువుతూ పిల్లలు స్పందిస్తూ ఉంటారు. టీచర్ ఉత్సాహంగా ఉంటే పిల్లలు ఉత్సాహంగా ఉంటారు. టీచర్ ముఖంలో విసుగు, విచారం, నిరుత్సాహం, కోపం వంటి భావాలు చూస్తూ పిల్లలు ఏమాత్రం ఉత్సాహంగా ఉండరు. ఆనందంగా ఉండలేరు. వాళ్ళు నీరసపడిపోతారు. టీచర్ ముఖంలో నిరంతరం ఉత్సాహం ఉరకలు వేస్తూ ఉండాలి. ఆనందంతో జీవంతో తొణికిసలాడుతూ ఉండాలి.

**నాగరికతలు విస్మరించిన బాల్యం:**

పరిణామ క్రమంలో బాల్యానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. చరిత్రలో నాగరికతలు బాల్యవస్థ ప్రాధాన్యాన్ని విస్మరించాయి. దీనివల్ల చాలా నష్టం జరిగింది. బాలలు తమలాగే ఉండాలను కోవడంతో మానవ వికాసం ఆగిపోయింది. బాల్యాన్ని అర్థం చేసుకోవడంలో మానవ నాగరికతలు శైశవదశలోనే ఉన్నాయి. యూరప్ లో మధ్యయుగ కాలంలో చర్చిలు జ్ఞాన వికాసానికి అడ్డుపడ్డాయి అనే విషయం మర్చిపోకూడదు.

**పిల్లలు అన్వేషకులు:**

పిల్లలు నిరంతరం అటు ఇటు తిరుగుతూ ఉంటారు. వాళ్ళు పరిశోధకులు. ప్రతి వస్తువు పరిశీలిస్తూ ఉంటారు. వాళ్లు యాత్రికులు. నిరంతరం ఎక్కడెక్కడో తిరుగుతూ ఉంటారు. వాళ్లు భవిష్యత్తు కాలంలోకి ప్రయాణం కట్టిన బాటసార్లు. ప్రపంచం అనే రంగస్థలంపై నటించడానికి తమ తమ పాత్రలను పోషించడానికి సిద్ధమవుతున్న పాత్రధారులు.

**మరిచిపోవడం:**

పిల్లలు నేర్చుకుంటారు. కానీ మర్చిపోతూ ఉంటారు. ఇది పిల్లలకు టీచర్లకు తల్లిదండ్రులకు అంతుచిక్కని సమస్య. ఈ సమస్యకు సమాధానం ఉంది. నేర్చుకుంటారు కాబట్టే మర్చిపోతారు. నేర్చుకోవడం కాదు చేయాల్సింది. అర్థం చేసుకోవడం. అర్థం చేసుకున్న విషయం మరిచిపోరు.

**సహజం అసహజం:**

పిల్లలు తమకిష్టమైనవి ఇష్టమొచ్చినంతసేపు నేర్చుకోవడం సహజం. ఇదిగో ఈ సమయములో ఇంతసేపు ఇది మాత్రమే నేర్చుకోవాలనడం అసహజం.

# స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందేదెన్నడూ?




మొగలుల పాలన అనంతరం ఈస్ట్ ఇండియా కంపెనీ, తదుపరి బ్రిటిష్ పాలనలో బానిసత్వంలో మగ్గిన భారతదేశానికి అనేక మంది ప్రాణాలు త్యాగం చేసి, మరెందరో జైలు శిక్ష అనుభవించి, ఆంగ్లేయుల నుండి భారత ప్రజానికానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించి నేటికి 75సంవత్సరాలు పూర్తి అయి, 76వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న ఈ తరుణంలో మన స్వాతంత్ర్య సమర యోధుల ఆశయాలు, స్వాతంత్ర్య లక్ష్యాలు నెరవేరాయా...! అందరికీ రాజ్యాంగ ప్రకారం అందవలసిన ఫలాలు అందుతున్నాయా...! దేశం దేదీప్యమానంగా వెలుగొందిపోతుంది అని నేటి కేంద్ర పాలకులు చెబుతున్న మాటలు వాస్తవమేనా...! దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించింది అని ఊకదంపుడు ఉపన్యాసాల నిజ స్వరూపం ఏమిటి..!? అనే విషయాలు విజ్ఞాన వంతులుగా, అభ్యుదయ భావాలు కలిగిన వారిగా మన దేశం నేటి వరకూ వివిధ రంగాల్లో సాధించిన ప్రగతి, అంతర్జాతీయ సూచికలు ద్వారా విశ్లేషణ చేయడం ద్వారానే దేశ అభివృద్ధి, ప్రజల వాస్తవ పరిస్థితిని అంచనా వేయగలం...

**ఐ.ప్రసాదరావు**
సంపాదకవర్గ సభ్యులు

తాజాగా 2022-23 సంవత్సర కాలంలో అనేక అంతర్జాతీయ సంస్థలు అనేక అంశాలపై అధ్యయనం చేసి, ర్యాంకులు ప్రకటించారు. “ఆకలి సూచీ”లో 107వ స్థానంలో భారత్ నిలుచుట బాధాకరమైన విషయం. మూడు పూటలా తిండి లేని వారు కోకొల్లలుగా ఉన్నారు అని పాలకులు గ్రహించాలి. నేటి కేంద్ర ప్రభుత్వ 9 ఏళ్ల పాలనలో పౌర హక్కుల ఉల్లంఘనలు పెరిగిపోయాయని “ఆమ్నెస్టీ” వంటి అంతర్జాతీయ సంస్థలు తరచూ పేర్కొంటున్నాయి. “పౌర స్వేచ్ఛ సూచీ”లో నేడు మనం 150వ స్థానంలో ఉండుట గమనార్హం. కనీసం భారత రాజ్యాంగం ప్రకారం మన హక్కులను, సాధకబాధకాలను ప్రభుత్వాలకు చెప్పుకునే ప్రజాస్వామ్య హక్కులను హరించే విధంగా నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. నిర్బంధ అరెస్టులు జరుగుతున్నాయి. శాంతియుత ర్యాలీలు, సమావేశాలకు కూడా అనుమతి లేకుండా చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. “లింగ సమానత్వం సూచీ” లో 135 వ స్థానంలో, “ఆరోగ్యం మరియు మనుగడ” సూచీలో 146వ స్థానంలో ఉన్నాము. ఇక ప్రపంచంలో సుమారు 5 కోట్ల మంది బానిసత్వంలో మగ్గిపోతున్నారు అని సర్వేలు చెబుతుండగా, వీరిలో సుమారు 1.1 కోట్లమంది భారతదేశంలోనే ఉన్నారు అని చెబు తూ 1వ స్థానంలో నిలిచుట దేనికి సంకేతం అని ఇక నైనా పాలకులు గ్రహించాలి. అభి వృద్ధి అంటే కంటికి కనపడే నాలుగు విమానాశ్రయాలు, ఆరు జాతీయ రహదారులు, వందేభారత్ రైళ్లు కాదని, ప్రతీ ఒక్కరికీ “కూడు, గూడు, గుడ్డ” అందించడమేనని తెలుసుకోవాలి.

పత్రికా స్వేచ్ఛ సూచీలో 161వ స్థానంలో నిలిచింది. ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఏమైనా రాసినా, ప్రసారం చేసిన తీవ్రమైన నియంత్రణ చేస్తున్నారు. పనికి తగ్గ వేతనం నేటికీ దేశంలో అన్ని చోట్లా అమలు కావడం లేదు అందుచేతనే “వేతనాల వృద్ధి రేటు” సూచీ లో 120 వ స్థానంలో ఉన్నాము. ఇటీవల కాలంలో పెట్రోల్/ డీజిల్/ గ్యాస్ ధరలు భారీగా పెరిగాయి. నిత్యావసర వస్తువులు, కాయగూరలు ధరలతో ప్రజల బతుకులు “గాయాలు” అవుతున్న కారణంచేత “ద్రవ్యోల్బణం” సూచీలో 60వ స్థానంలో ఉన్నాము. పర్యావరణ పరిరక్షణలో తరచూ విఫలం కావడంతో 180వ స్థానంలో నిలిచింది. వాతావరణ కాలుష్యం పెరుగు తుంది. సామాజిక భద్రత, ఆరోగ్యం, ఆదాయం, స్వేచ్ఛ వంటి అంశాలు ఆధారంగా చేసుకుని ఇచ్చే “వరల్డ్ హేపినెస్ ఇండెక్స్” లో భారత్ నేడు 126వ స్థానంలో నిలిచింది. ఎంత బాధాకరం.... ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పబడే మన భారతదేశం “ ఈఏయు డెమోక్రసీ ఇండెక్స్”లో 53వ స్థానంలో నిలిచింది.

“అవినీతి సూచీలో” భారత్ 85వ స్థానంలో ఉన్నది. దుర్భరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్న 157 దేశాల్లో “దయనీయ సూచీలో” భారత్ 103వ స్థానంలో ఉండుట గమనార్హం. సైన్యానికి కేటాయించే నిధుల్లో కోత విధిస్తున్నారు. రెగ్యులర్ ఉద్యోగ స్థానంలో కాంట్రాక్టు ( ఫిక్స్డ్ టైం) ఉద్యోగ నియామకాలు “అగ్నివీర్” ప్రవేశపెట్టినారు. సైన్యానికి అవసరమైన బూట్లు, వస్త్రాలు కూడా అందరికీ అందటంలేదు అని వార్తలు వస్తున్నాయి. అందుచేతనే 33వ స్థానంలో నిలిచింది. దేశం అభివృద్ధి చెందాలంటే ఎగుమతులు పెరగాలి. పరిశ్రమలు స్థాపించాలి. దీనికి విరుద్ధంగా భారతదేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను దశల వారీగా మూసేస్తూ, కార్పోరేట్

వ్యక్తులకు దారాదత్తం చేయుట జరుగుతుంది. తాజాగా.... విశాఖ స్టీల్ ప్లాంట్. వివిధ బ్యాంకులు విలీనం చేసారు. తెలుగు వారి ఏకైక బ్యాంకు "ఆంధ్రా బ్యాంక్" కనుమరుగైంది.

మానవ వికాసం, నైపుణ్యాలు అంశాలు ఆధారంగా ఇచ్చే, "మానవ అభివృద్ధి సూచిక "(హెచ్‌డిఐ)లో 132వ స్థానంలో మన భారత్ నిలిచింది. ఇదే అంశంలో దాదాపు మన దేశ జనాభా కలిగిన చైనా 79వ స్థానంలో ఉండుట గమనార్హం. పనిచేయగల సామర్థ్యం, ఉత్సాహం ఉన్న మన యువతికి, తగినన్ని ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల, ప్రస్తుతం 8.11 నిరుద్యోగ రేటుతో "ప్రపంచ నిరుద్యోగిత" సూచీ లో 117 వ స్థానంలో నిలిచింది. మేము అధికారంలోకి వస్తే ప్రతీ ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి, కేంద్రంలో అధికారంలోకి వచ్చి, నేటికీ 9 సంవత్సరాలు నిండినా, దేశంలో ఎంతమందికి రెగ్యులర్ ఉద్యోగాలు ఇచ్చేరో...ఈ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా వాస్తవాలు భారత ప్రజలకు తెలపాలి. అదే విధంగా, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ( ఎఫ్ డీ ఐ)లు కూడా గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే, నేడు 16.3% శాతం క్షీణించి "ప్రపంచ ఎఫ్ డీ ఐ సూచీలో" 7వ స్థానంలో ఉన్నాము. భవిష్యత్తులో ప్రపంచంలోనే అతిపెద్ద 3 లేదా 4వ ఆర్థిక వ్యవస్థగా, 500 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపొందుతుంది అని నోరూరించే మాటలు ఎంత వరకూ సాధ్యమో వేచి చూడాలి...!? "ఎక్స్‌పోర్ట్ సూచీ లో" ఎగుమతులు కూడా బలహీనంగా ఉండటం వల్ల భారత్ 15వ స్థానంలో నిలిచింది. ప్రస్తుతం దేశ జిడిపి 277 లక్షల కోట్ల రూపాయలు అంచనా. అయినా తలసరి జిడిపి 6 లక్షల రూపాయలు దాటకపోవడంతో "తలసరి జిడిపి సూచీ లో" భారత్ 127వ స్థానంలో ఉంది.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో మన రూపాయి విలువ, అమెరికా డాలర్ తో సమానంగా ఉండగా, నేడు ఒక డాలర్ కు 82 రూపాయలు ఖర్చు చేయవలసి ఉన్నది. దీంతో "కరెన్సీ పతనం సూచిలో" 125వ స్థానంలో ఉంది. గడచిన 9 సంవత్సరాల కేంద్ర పాలన వలన నిత్యావసర వస్తువుల ధరలు సుమారు 300% శాతం పెరిగాయి. దీంతో "ప్రపంచ వినియోగదారుల సూచీలో" భారత్ 60 వ స్థానంలో నిలిచింది. సగటున ప్రతీ భారతీయుని నెత్తిమీద 1.2 లక్షల అప్పు ఉన్నది. ఈ లెక్కన చూస్తే, భారత జిడిపి 277 లక్షల కోట్లలో 160 లక్షల కోట్ల అప్పు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో "జిడిపిలో ప్రభుత్వ అప్పు సూచీలో" భారత్ 161వ స్థానంలో నిలిచింది. అంతర్జాతీయ నివేదికలు ప్రకారం ప్రతీ వెయ్యి మంది జనాభాకు ఒక డాక్టర్ ఉండాలి. అయితే మన దేశంలో దాదాపు రెండు వేల మందికి ఒక వైద్యుడు ఉన్నట్లు తెలుస్తోంది. దీని ఆధారంగా చూస్తే, "ప్రపంచ వైద్య సేవలు సూచీలో" భారత్ 67వ స్థానంలో ఉంది. కరోనా కాలంలో మన దేశంలో వైద్య రంగం ఎంత బలహీనంగా ఉందో తేటతెల్లమైంది. ఇకనైనా పాలకులు విద్యా వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. "సామాజిక సంక్షేమం సూచీ లో" భారత్ 91వ ర్యాంక్‌లో ఉంది. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు అమలు చేయాలి. " ఇంటర్నెట్ షట్ డౌన్" లో భారత దేశం మొదటి స్థానంలో ఉంది. భారత్ వాటా 56% శాతంగా ఉంది. తరచూ జమ్మూ కాశ్మీర్, కల్లోలిత ప్రాంతాల్లో తరచూ ఇంటర్నెట్ షట్ డౌన్ చేస్తున్నారు.

142 కోట్ల పైబడి జనాభా ఉన్న నేటి భారతదేశంలో సుమారు 40 కోట్ల మంది ప్రజలు పేదరికంలో బ్రతుకు ఈడిస్తున్నారు. ప్రభుత్వాలు ఓట్లు దండుకునే క్రమంలో సంక్షేమ పథకాలు, ఉచిత పథకాలు అమలు చేస్తున్నారు తప్ప, వాస్తవంగా పేద మధ్య తరగతి ప్రజల జీవితాలు మెరుగుపడే విధానాలకు పునాదులు వేయడం లేదు. అందరికీ విద్య , వైద్యం అందించేం దుకు ప్రభుత్వాలు కృషి చేయాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. బడ్జెట్ లో కేటాయింపులు పెంచాలి. లేనట్లయితే ఇప్పుడు భారత్ పేదరికం సూచిలో 79వ స్థానంలో ఉన్న విధంగా కొనసాగనుంది. ఇలా గత 75 సంవత్సరాలుగా కేంద్రంలో, వివిధ రాష్ట్రాల్లో అనేక పార్టీలు, నాయకులు పాలన అందించినా, కేరళ, ఢిల్లీ వంటి కొన్ని రాష్ట్రాలు మినహా మిగిలిన అన్ని రాష్ట్రాలు అనేక రంగాల్లో అభివృద్ధి సూచికల్లో బాగా వెనుకబడి ఉన్నాయి. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ ప్రకారం పరిపాలన కొనసాగించాలి. నూతన విద్యా విధానాన్ని సవరించాలి. సామాజిక భద్రతగా ఉన్న పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలి. గిట్టుబాటు ధర కల్పించాలి. రైతులకు లాభసాటిగా వ్యవసాయాన్ని చేయాలి. రైతులు, కౌలు రైతుల ఆత్మహత్యలను నిరోధించాలి. పారిశ్రామిక రంగానికి నూతన జవసత్వాలు అందించాలి. కార్మికుల వేతనాలు సౌకర్యాలు మెరుగు పరచాలి. పబ్లిక్ రంగ సంస్థలను, పరిశ్రమలను కాపాడాలి. నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ఉత్పత్తి రంగాలకు ప్రాధాన్యత ఇచ్చుట ద్వారానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పడి, నిరుద్యోగం తగ్గి, వాస్తవ తలసరి ఆదాయం పెరుగుతుంది. జీవన ప్రమాణాలు మెరుగు పడతాయి. తద్వారా వ్యక్తిగత అభివృద్ధి తోపాటు దేశం అన్ని రంగాల్లో, అన్ని రకాలుగా అభివృద్ధి సాధిస్తుందని భావిద్దాం... స్వాతంత్ర్య సమర యోధుల ఆకాంక్షలు నెరవేరుతాయి అని ఈ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మనం అందరం ఆశిద్దాం....

# ఉపాధ్యాయుల జీతాల సమస్యల పరిష్కరించాలి
# అక్రమ బదిలీలు రద్దు చేయాలి




విజయనగరం




అనకాపల్లి




అల్లూరి సీతారామరాజు




తూర్పుగోదావరి




పశ్చిమగోదావరి




ఏలూరు




ఎన్.టి.ఆర్.విజయవాడ





కృష్ణా




గుంటూరు




బాపట్ల




ప్రకాశం




నెల్లూరు




చిత్తూరు




అన్నమయ్య




నంద్యాల

# సదస్సులు - సమావేశాలు

**గుంటూరు**

గత సంవత్సరం 3,4,5 తరగతులు మెర్జింగ్‌కు గురియైన ప్రాథమిక పాఠశాలలు తల్లిదండ్రుల ఆదరణకు దూరమై త్వరలో మూత పడేందుకు సిద్ధంగా ఉన్నాయని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. తక్షణమే జిఓ నం.117ని రద్దుచేసి ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి 5 తరగతులు కొనసాగించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. జూలై 16న జిల్లా అధ్యక్షురాలు బి.ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగింది. జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్‌లు తగ్గటానికి ప్రభుత్వ విధానాలే కారణమని వారు ఆరోపించారు. పిల్లలు ప్రభుత్వ పాఠశాలకు దూరమై ప్రవేట్ కాన్వెంట్‌లో చేరితే నాడు-నేడు పేరుతో వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసి ప్రయోజనం ఏమిటని వారు ప్రశ్నించారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.కళాధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర బాధ్యతల భారం విపరీతంగా పెరిగి పోయిందని దీని ప్రభావం బోధనపై పడి పిల్లలకు నష్టం జరుగుతుందని అన్నారు. తక్షణమే బోధనేతర పనులను అనవసరమైన శిక్షణలను గందరగోళ విద్యా కార్యక్రమాలను రద్దుచేసి స్పష్టమైన విద్య విధానాన్ని రూపొందించి ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షురాలు ఎ.ఎన్.కుసుమ కుమారి, ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు ఎన్.కుమార్ రాజా, రాష్ట్ర ప్రచురణల కమిటీ ఎం.హనుమంతరావు, జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, ఎ.ఎల్.శివపార్వతి, ఎం.డి.దౌలా, జిల్లా కార్యదర్శులు మరియు జిల్లా ఆఫీస్ బేరర్స్ పాల్గొన్నారు.

**కడప**

ఇటీవల జరిగిన బదిలీలలో వివిధ పాఠశాలలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు క్యాడర్ స్ట్రెంత్ అప్డేట్ కాలేదన్న నెపంతో జీతాలు చెల్లించకపోవడాన్ని తీవ్రంగా నిరసిస్తున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రీనివాసరావు తెలిపారు.

జూలై 5న కడప యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా తీసుకునే నిర్ణయాల వల్ల అటు విద్యారంగానికి ఇటు ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం చేకూరుతున్నట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వ విద్యారంగంలో నూతన విధానాలు ప్రవేశపెడుతున్నట్లు చెబుతున్న ప్రభుత్వం అందుకు తగ్గట్లు ఉపాధ్యాయ నియామకాలు గాని కొత్త పాఠశాలల ఏర్పాట్లు గాని చేయకుండా జీవో నెంబర్ 117ను అడ్డుపెట్టి ఉన్న పాఠశాలలను, ఉపాధ్యాయ పోస్టులను కుదించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు.

కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు నవకోటేశ్వరరావు లక్ష్మీ రాజా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్ పాలెం మహేష్ బాబు జిల్లా సహాధ్యక్షులు రవికుమార్ నాయకులు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు**

ముఖ్యమంత్రి ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లప్ప ఆరోపించారు. జూలై 27న ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జె.ఎల్లప్ప మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ రూపొందించి పదోన్నతులు, కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. ఇప్పటికే 21మంది చనిపోయారని వారి కుటుంబాలను అదుకో వల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. సిపిఎస్‌కు చెల్లింపులు చేస్తున్నా... నగదు ప్రాన్ ఖాతాకు జమ అవుతుందో లేదో తెలియని పరిస్థితిని వాపోయారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు వీరూపాక్షి, భాగ్యరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రచయితలకు ఆహ్వానం

సృజనాత్మకత, అభ్యుదయ భావజాలం కల్గిన రచనలను ఐక్య ఉపాధ్యాయ పాఠకులకు అందించాలనే లక్ష్యంతో కథలు, వ్యాసాలు, కవితలు పంపవలసిందిగా రచయితలను ఆహ్వానిస్తున్నాము. సామాజిక వాస్తవాన్ని ప్రతిబింబించే ఏ అంశానైనా వస్తువుగా తీసుకుని రచనలు పంపండి.

అనుకరణ, అనువాదం కాకుండా స్వీయ రచన అయి వుండాలి. హామీ పత్రం జతపరచండి. ప్రచురనార్హమైన రచనలను సమయానుకూలంగా "ఐక్యఉపాధ్యాయ"లో ప్రచురిస్తాము. రచనతోపాటు రచయిత ఫోటో, చిరునామా, ఫోన్ నంబర్ పంపండి.

**- సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

**మీరు పంపవలసిన చిరునామా : యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.**

**మెయిల్ : ikyopadhyaya1975@gmail.com**

# జిల్లాల ప్రాతినిధ్యాలు

## శ్రీకాకుళం

**సర్వశిక్ష అభియాన్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారికి ప్రాతినిధ్యం:** ప్రతి ఏడాది పాఠశాలలో విద్యుత్ బిల్లులు చెల్లించుటకు, ఇతర అవసరాల నిమిత్తం పూర్తి గ్రాంట్లను విడుదల చేసే సంప్రదాయం ఉంది .గత ఆర్థిక సంవత్సరంలో పాఠశాలకు విడుదల చేయాల్సిన గ్రాంట్లను ఐదు విడతలుగా విభజించి అందు రెండు విడతలను మాత్రమే విడుదల చేసి మిగిలిన మూడు విడతలను ప్రభుత్వము బకాయి ఉంచడం జరిగింది. ఈ బకాయిలను చెల్లించకుండానే కొత్త ఆర్థిక సంవత్సరంలో మూడు నెలలు గడిచింది. ఇప్పటికీ పాత బకాయిలను చెల్లించలేదు .వీటిని వెంటనే చెల్లిస్తూ ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గ్రాంట్లు కూడా విడుదల చేసేందుకు తగు చర్య తీసుకోవాలని సర్వ శిక్ష అభియాన్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి ఆర్ జయ ప్రకాష్ గారిని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్ )ఆధ్వర్యంలో జూలై 6న ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఆయన స్పందిస్తూ బకాయి గ్రాంట్లు విడుదలకు తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రాతినిధ్యం చేసిన వారిలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చౌదరి రవీంద్ర, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి అప్పారావు ఎస్ కిషోర్ కుమార్ ఉన్నారు.

**జిల్లా ట్రజరీ అధికారికి ప్రాతినిధ్యం :** ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీలు, రేషనలైజేషన్ సందర్భంగా జిల్లాలో 40 ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల పోస్టులు ఇతర పాఠశాలలకు బదలాయింపు జరిగిన సందర్భంగా ఆ పాఠశాలల్లో పని చేయుచున్న ఉపాధ్యాయుల జీతములు డ్రా చేయుట నిమిత్తము ఆయా మండల విద్యాశాఖ అధికారులకు అప్పగించడం జరిగింది. ఈ విషయంలో పలు సబ్ ట్రెజరీల్లో అభ్యంతరాలు ఎదురవుతున్న నేపథ్యంలో జిల్లా ట్రెజరీ అధికారి సావిత్రి గారిని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో జూలై 6న ప్రాతినిధ్యం చేయడం జరిగింది. జీతాలు చెల్లించే విషయంలో ట్రెజరీ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేయాలని కోరడం జరిగింది. ఆమె స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రాతినిధ్యం చేసిన వారిలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చౌదరి రవీంద్ర ,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి అప్పారావు ఎస్ కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి

భీమవరం నుండి ఎనిమిది కిలోమీటర్లు వరకు ఉన్న గ్రామాల్లోని సంస్థలు ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉద్యోగులందరికీ 16% హెచ్ఆర్ఏ వర్తించేలా ఉత్తర్వులు ఇవ్వాలని భీమవరం ఆర్డీవో గారికి వినతి పత్రం ఇస్తున్న రాష్ట్ర కోశాధికారి బి.గోపిమూర్తి, జిల్లా అధ్యక్షులు పిఎస్ విజయరామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ కె.వి రామభద్రం జిల్లా కోశాధికారి సిహెచ్ పట్టాభి రామయ్య జిల్లా కార్యదర్శులు సాయిరా%శీ% డి ఏసుబాబు జి రామకృష్ణంరాజు పాలకోడేరు భీమవరం కాళ్ల ఉండి మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వినతి పత్రం ఇవ్వడం జరిగినది

గతంలో 12% హెచ్ఆర్ఏ పొందుతున్న జిల్లా ముఖ్య కేంద్రాలలోని ఉద్యోగులు ఉపాధ్యాయులందరికీ 16% హెచ్ఆర్ఏ ఇవ్వవలసి ఉన్నది కానీ 8 కిలోమీటర్స్ లో కొన్ని గ్రామాలకు 16% ఇచ్చి ఉండలేదు కనుక అందరికీ వర్తించేలా ఉత్తరాలు ఇవ్వాలని కోరడం జరిగింది.

## గుంటూరు

బదిలీలు, ప్రమోషన్ల వలన వేలమంది ఉపాధ్యాయులు కొత్త స్థానాలలో విధులలో చేరడం జరిగింది. తక్షణమే క్యాడర్ స్ట్రెంత్ సర్దుబాటు చేసి వెంటనే తీసుకోవాలని యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్ జిల్లా ఖజానా అధికారి బి.రాజగోపాల్ రావుని కోరారు. జూలై 10వ ఖజానా కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులతో పాటు కలిసి బదిలీల, ప్రమోషన్ల వల్ల జీతాలు చెల్లింపు ఆగిపోయి ఉన్నదని టీచర్లు అనేక రకాలా ఇఎంఐలు చెల్లించే పరిస్థితి లేక అవస్థలు పడుతున్నారని వారు తెలియజేసారు. తక్షణమే పొజిషన్ ఐడి ఇచ్చి క్యాడర్ స్ట్రెంత్ అప్‌గ్రేడ్ చేసి జిల్లాలోని అందరు సబ్ ట్రజరీ అధికారులకి చెల్లించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని వారు వినతిపత్రం అందజేసారు. ఖజానా అధికారి బి.రాజ గోపాలరావు గారికి అందిస్తూ జీతాల చెల్లింపుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు సిహెచ్.ఆదినారాయణ, ఎం.డి.షకీలా బేగం, జి.వెంకటేశ్వరరావు, ఎం.గోవిందయ్య, కె.రంగారావు, కె.ప్రభుజీ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**చేబ్రోలు :** విద్యార్థుల సంఖ్య 30కి పెరిగిన ప్రాథమిక పాఠశాలలు కొత్తపేట మరియు వీరనాయకునిపాలెంలో ఒకరే ఉపాధ్యాయులు ఉండినందున విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరో ఉపాధ్యాయుని కేటాయించవలసిందిగా కోరడం జరిగింది. ఉపాధ్యాయుల సర్వీస్ రిజిస్టర్ అప్డేట్ చేయుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా, పి.ఆర్.సి. అరియర్స్ స్టేట్మెంట్లను ఎస్.ఆర్.లో నమోదు చేయవలసిందిగా చేబ్రోలు మండల ఎంఈఓ-1 ఎం.వి. హెచ్ ప్రసాదు మరియు ఎంఈఓ-2 ఆర్.సుబ్బారావు గార్లకు చేబ్రోలు మండల కమిటీ నాయకులు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వై రమేష్ బాబు, ప్రధానకార్యదర్శి డి నాగేశ్వరరావు, కోశాధికారి కె శ్రీనివాసరావు, మండల కార్యదర్శి కె శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిలర్లు ఎల్వి రమణారావు, జి.రత్న శేఖర్ బాబు, సీనియర్ నాయకులు మహమ్మద్ ఈసా మరియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

### కడప

ఇటీవల జరిగిన బదిలీలు పదోన్నతులలో వివిధ పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయుల క్యాడర్ స్ట్రెంత్ సమస్యల వల్ల జీతాలు చెల్లించడంలో తీవ్ర జాప్యం ఏర్పడుతున్నదని దీనిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు కడప జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి గారిని జూలై 11న కలిసి ప్రాతినిధ్యం చేసారు.

ఈ సందర్భంగా పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ బదిలీలు పదోన్నతుల వల్ల దాదాపు 50 శాతం మంది ఉపాధ్యాయులు ఈనెల జీతాలు అందుకోలేకపోయారని అలాగే పిజిటిలుగా వెళ్ళిన స్కూల్ అసిస్టెంట్లు రెండు నెలలుగా జీతాల కోసం ఎదురు చూస్తున్నారని, డిఈఓ పూల్‌లో ఉన్న ఎల్.పి.లకు కూడా జీతాలు ఆలస్యం అవుతున్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏజాస్ అహ్మద్, నాయకులు కిరణ్ కుమార్ జావిద్ సిద్ధయ్య శ్రీకాంత్ ప్రధానోపాధ్యాయులు గంగన్న తదితరులు పాల్గొన్నారు.

### చిత్తూరు

జూలై 2వ తేదీన చిత్తూరు జిల్లా విద్యాశాఖాధికారి విజయేంద్ర రావుని కలిసి నూతనంగా పోస్టులు కేటాయించిన పాఠశాలల కేడర్ స్ట్రెంత్‌ను త్వరగా అప్రూవల్ చేయాలని, తద్వారా జీతాల మంజూరుకు అవకాశం కల్పించాలని కోరుతూ వినతిపత్రం సమర్పిస్తున్న ఉమ్మడి జిల్లా యుటియఫ్ నాయకులు రాష్ట్ర కార్యదర్శులు ఎస్ఎస్ నాయుడు, రఘుపతి రెడ్డి, తిరుపతి, చిత్తూరు జిల్లాల ప్రధాన కార్యదర్శులు ముత్యాల రెడ్డి, జి.వి.రమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవరాల నిర్మల, చిత్తూరు జిల్లా గౌరవాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు దండు రామచంద్రయ్య, నాయకులు రమణ, పార్థసారధి, జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు.

### కర్నూలు

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్‌కుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి జయరాజు, జిల్లా సహాధ్యక్షుడు రవికుమార్ అన్నారు. కర్నూలుకు విచ్చిన విద్యా శాఖ జెడి సర్వీసెస్ మువ్వా రామలింగంకు యుటియఫ్ ప్రతినిధి బృందం వినతిపత్రం సమర్పించింది. కర్నూలు జిల్లాకు భారీ సంఖ్యలో స్కూల్ అసిస్టెంట్, హెడ్మాష్టర్ పోస్టులు మంజూరు చేసి, బదిలీలు పదోన్నతులను విజయవంతంగా చేపట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

బదిలీలు, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయుల జీతాల సమస్యలు పరిష్కరించాలన్నారు. యుటియఫ్ ఆర్థిక కార్యదర్శి హేమంత్ కుమార్, గౌరవాధ్యక్షుడు మారెప్ప, జిల్లా కార్యదర్శి నవీన్ పాటీ, జిల్లా నాయకులు హనుమంతు పాల్గొన్నారు.

## ఈశాన్యంలో దేశద్రోహం

– చిలుకూరి శ్రీనివాసరావు
యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

ఓ పక్క
దేశ విజ్ఞానం
భూఉపరి తలం దాటి,
విను వీధుల్లోంచి దూసుకుంటూ
జాబిల్లికి చేరిపోతోంది!
మరోవైపు అజ్ఞానం
తల నుండి మోకాలికి
అక్కడ నుంచి అరికాలికి జారి,
వనితల్ని వివస్త్రలు చేసి,
వీధుల్లో ఊరేగిస్తూ పైశాచికమవుతోంది!
చంద్రయాన్ విజయానికి
ఉప్పొంగిపోవాలా?
మానవత్వాలు మసకబారుతున్న
ఈశాన్య ఊచకోతలకు
కుంగిపోవాలా?
వాళ్ల వైరుధ్యం
మతమో? తెగో? కావచ్చు!
అలాని,ఏకంగా
తలలే తెగ నరికేసుకుంటారా?!
ఎవరి పట్టు కోసమో?
ఆకుపచ్చని నేలపై
నెత్తుటి మరకలు చిందాలా?!
అమాయక గిరిజనం
బలిదానాలు కావాలా?
అడవి బిడ్డల్లో
అలజడులు రేపి
మానభంగాలు చేసేసి
ఊపిర్లు పీల్చేశాక కూడా
వాళ్లని మనుషులనుకుంటే పొరబాటే!
పరవశించే ప్రకృతిని
పొరుగుదేశాలుజి
పర్యాటక ప్రగతిగా మార్చుకుంటుంటే!
మణిపూర్ లో మంటలు సృష్టించి
రాజకీయ అంటకాగాలని
యోచించే యాకుహనా వ్యూహకర్తలు
నిస్సందేహంగా దేశద్రోహులే!

# బదిలీ అయిన ఉపాధ్యాయుల జీతాలు వెంటనే చెల్లించాలని అక్రమ బదిలీలు రద్దు చేయాలని

**విజయనగరం**

### అక్రమ బదిలీ రద్దుకు యుటిఎఫ్ ధర్నా

అక్రమ బదిలీలు రద్దుచేయాలని, బదిలీ అయిన ఉపాధ్యాయులు వేతనాలు వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమేష్‌చంద్ర పట్నాయక్, జెఎవిఆర్‌కె ఈశ్వరరావు, రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి, డి.రాము డిమాండ్ చేసారు. స్థానిక జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట జూలై 13న యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ధర్నా చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెలలో ఉపాధ్యాయ బదిలీల కౌన్సిలింగ్ జరిగిందని, ఆ కౌన్సిలింగ్‌లో కాకుండా సిఫార్సులు ఆధారంగా అనేక బదిలీలు ఇటీవల జరిగాయని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. మరోవైపు బదిలీపై వెళ్లిన ఉపాధ్యా యులకు వేతనాలు వేయలేదని, వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసారు. అనంతరం ఏ.డి.కి వినతిపత్రం అందజేసారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు సత్య శ్రీనివాస్, తిరుపతి నాయుడు, రాజారావు, ప్రసాద్, కె.శ్రీనివాస్, రామకృష్ణ, నిర్మల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**విశాఖపట్నం**

### జీతాలు చెల్లించాలని ఉపాధ్యాయుల ధర్నా

ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో జూలై 13వ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అక్రమ బదిలీలు నిలుపుదల చేయాలని, మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న జివిఎంసి, భీమిలి ఉపాధ్యాయుల జీతాలు వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేసారు. జిల్లా ప్రధానకార్యదర్శి అంబేద్కర్ మాట్లాడుతూ... ఇది కేవలం తొలి అడుగేనని, సమస్యలు పరిష్కారం కాని పక్షంలో పాఠశాల విద్యా కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన పత్రాన్ని డిఇఓకు అందించారు. నిరసన కార్యక్రమంలో పైడిరాజు, సామ రాజులు, చుక్క సత్యం, ఉప్పాడ రాము, రియాజ్, అహ్మద్, ఉషారాణి, వివిధ మండలాల నుంచి సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

**అనకాపల్లి**

### డిఇఓ ఆఫీస్ ఎదుట నిరసన

ఉపాధ్యాయుల దొడ్డిదారి బదిలీలను వెంటనే రద్దు చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చినబ్బాయి డిమాండ్ చేసారు. కొండకొప్పాకలోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో జూలై 13న నిరసన చేపట్టారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిలీల ప్రక్రియ పూర్తయిన తర్వాత... అంగబలం, అర్థబలం, రాజకీయ పలుకుబడి ఉన్న ఉపాధ్యాయులను కోరుకున్న చోటుకు బదిలీ చేయడం అత్యంత శోచనీయమన్నారు. దొడ్డిదారి చేపట్టిన బదిలీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు సుబ్బారావు, అధ్యక్షురాలు వత్సవాయి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**తూర్పుగోదావరి**

### అక్రమ బదిలీలు ఆపాలని ధర్నా

ప్రభుత్వ సిఫార్సుల పేరుతో చేస్తున్న అక్రమ బదిలీలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ముమ్మిడివరంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు జూలై 13న ధర్నా నిర్వహించారు. బదిలీ చేసిన ఉపాధ్యాయులకు జీతాలు వెంటనే చెల్లించాలని, క్యాడర్ స్ట్రెంత్ స్పష్టం చేయాలని డిమాండ్ చేసారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడారు.

యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.జ్యోతిబసు, ఎమ్.టి.వి. సుబ్బారావు, జివి రమణ, వై.మురళీమోహన్, పెన్నాడ శ్రీనివాస్, వైవిఎస్ఎన్ బాలాజీ, జెవివి జిల్లా అధ్యక్షుడు జె.సత్యనారాయణ, నారాయణ, దశరథరామయ్య, ఆర్‌బివి రమణ, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి**

పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో డీఈఓ కార్యాలయం ముందు అక్రమ బదిలీలు ఉపాధ్యాయ జీతాల సమస్యల మీద జూలై 13న నిరసన ప్రదర్శన జరిగింది. జిల్లా గౌరవ అధ్యక్షులు మార్కండే యులు అధ్యక్షత వహించారు.

ముఖ్యఅతిథిగా రాష్ట్ర కోశాధికారి గోపి మూర్తి హాజరై ఉపాధ్యాయ జీతాల చెల్లింపు గురించి విద్యాశాఖ అధికారుల అలసత్వం గురించి మరియు బదిలీల్లో జరిగిన తప్పులు వలన ఉపాధ్యాయులు నష్టపోయిన విధానం గురించి ప్రసంగించారు

ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ సిహెచ్ పట్టాభి రామయ్య జిల్లా కార్యదర్శి సాయిరాం పి క్రాంతి కుమార్ డి ఏసుబాబు రామకృష్ణ ప్రసాద్ జై కుమార్ జి రామకృష్ణంరాజు కుమార్

బాబ్జి రాష్ట్ర కౌన్సిలర్ రామానుజరావు మరియు మండలాల నుండి వచ్చిన బాధ్యులు పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమం అనంతరం డిఈఓ గారికి వినతిపత్రం ఇచ్చి తక్షణం సమస్యలు పరిష్కరించాలని లేనిచో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

**ఏలూరు**

ఏలూరు డీఈఓ కార్యాలయం వద్ద జూలై 13న నిర్వహించిన కార్యక్రమంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ధర్నా శిబిరానికి యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కె ముస్తఫా అలీ అధ్యక్షత వహించారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో సుమారు 80 వేల మంది దరఖాస్తు చేయగా అందులో 52,000 మందికి అర్హత పొందారని అయితే రాష్ట్ర ప్రభుత్వం సాధారణ బదిలీలకు ముందు 200 సిఫారసు బదిలీలు ఈ సాధారణ బదిలీలు అనంతరం 500 సిఫారసు బదిలీలు చేయడం ద్వారా మొత్తం బదిలీల ప్రక్రియ అపహాస్యానికి గురి అయిందని ఆయన ఈ సందర్భంగా విమర్శించారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రవికుమార్ మాట్లాడుతూ బదిలీల్లో అన్యాయం జరిగిన వారికి ప్లేసులు కేటాయింపులో విపరీతమైన జాప్యం చేస్తున్నారన్నారు. జిల్లా గౌరవాధ్యక్షులు ఎంవి శ్యాంబాబు గారు మాట్లాడుతూ బదిలీల తర్వాతే ఏర్పడిన ఖాళీలు భర్తీ చేసేందుకు నిర్వహించిన ప్రమోషన్ కౌన్సిలింగ్లో మంచి ప్లేసులు జూనియర్లకే కేటాయించారని, ప్రమోషన్ కౌన్సిలింగ్లో నిర్వహించిన అధికారులు వైఖరి సీనియర్లకు అన్యాయం జరిగిందని అన్నారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వి కనకదుర్గ మాట్లాడుతూ బదిలీలు జరిగి నెల రోజులు గడిచినా ఇంతవరకు ఉపాధ్యాయ క్యాడర్స్ స్ట్రెంగ్త్ నిర్ధారించలేదని వెంటనే జీతాలు సమస్య పరిష్కరించాలని కోరారు.

రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పీవీ నరసింహారావు మాట్లాడుతూ కొత్తగా నియమించిన ఎంఈఓ-2లకు డ్రాయింగ్ పవర్ ఇవ్వకపోవడం పక్క మండలాల ఎంఈఓలకు ఎఫ్ఏసి ఇవ్వకపోవడం ఈ కారణాల వల్ల ఉపాధ్యాయులకు జూన్ నెల జీత భత్యాలు ఇంతవరకు చెల్లింపు కాలేదని వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిలు ఈ శివశంకర్, ఎస్ సుధారాణి, యన్.రాంబాబు ,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ బి మోహన్ రావు అలాగే ఏలూరు డివిజన్ వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎన్.టి.ఆర్**

ఉపాధ్యాయుల జీతాలు చెల్లించుటకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎన్టిఆర్ జిల్లా విద్యాశాఖ కార్యాలయం వద్ద ఎన్టిఆర్ జిల్లా యుటియఫ్ శాఖ ఆధ్వర్యంలో జూలై 13న నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని వెంటనే జీతాలు చెల్లించాలని, ఉపాధ్యా యుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేసారు.

ఈ సందర్భంగా యుటియఫ్ ఎన్టిఆర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఎ.సుందరయ్య మాట్లాడుతూ గత నెలలో బదిలీ అయిన ఉపాధ్యాయుల, పదోన్నతి పొందిన ఉపాధ్యా య వివరాలు హైస్కూల్ ప్లస్ -2 ప్రమోషన్స్‌పై వెళ్లిన ఉపాధ్యాయుల కేడర్ వివరాలు డిఇఓ నుండి డిటిఓ ద్వారా సబ్ ట్రజరీలకు రాలే దన్నారు. దీనివల్ల బదిలీ అయిన ఉపాధ్యాయుల జీతభత్యాలు చేయుటకు ఆటంకం ఏర్పడిందన్నారు. దీనికి సంబంధించిన ఉపాధ్యాయుల వివరాలు వెంటనే పంపుటకు అవసరమయ్యే చర్యలు తీసుకోవలసిందిగా కోరారు.

యుటియఫ్ కార్యదర్శి ఎస్.పి.మనోహర్‌కుమార్ మాట్లాడుతూ గత నెలలో బదిలీలు జరిగినా నేటికీ ఆయా వివరాలు విద్యాశాఖ నుండి ట్రజరీ డిపార్ట్‌మెంట్‌కు పంపడంలో అధికారుల నిర్లక్ష్యాన్ని తప్పుబట్టారు. రాష్ట్ర, జిల్లా అధికారులు వెంటనే స్పందించి జీతాలు ఇచ్చుటకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి డి.హరిప్రసాద్, ఉపాధ్యక్షులు కృష్ణ, రాష్ట్ర కౌన్సిలర్ పాలకొల్లు శ్రీనివాసరావు, విజయవాడ సిటీ నాయకులు సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి.లీల, కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, విజయవాడ ప్రధానకార్యదర్శి అల్లిక నరసింహారావు, షరీఫ్, అనంత్ వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఎన్టిఆర్ జిల్లా విద్యాశాఖాధికారిని సి.వి. రేణుకకు వినతిపత్రం అందజేసారు.

**కృష్ణా**

**ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి**

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకుని పరిష్కార చర్యలు చేపట్టాలని లేదంటే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం తీవ్రతరం చేస్తామని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ఏ.ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. ఇటీవల ప్రభుత్వం చేసిన ఉపాధ్యాయ బదిలీల్లో అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని, వాటిని సరిచేయాలని, ప్రతినెలా ఒకటో తేదీన ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జూలై 13న యుటియఫ్ కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి జె.లెనిన్‌బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకత లోపించిందని విమర్శించారు. జిల్లా అధ్యక్షులు బి.కనకారావు మాట్లాడుతూ

రాష్ట్ర వ్యాప్తంగా 80వేల మంది ఉపాధ్యాయులు బదిలీలకు దరఖాస్తు చేసుకుంటే 52వేల మందికి అవకాశాలు కల్పించారని ఇవి కూడా సక్రమంగా జరిగిన దాఖలాలు లేవన్నారు. ప్రతి నెల సక్రమంగా వేతనాలు చెల్లించక పోవడంతో ఉపాధ్యాయులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, కాబట్టి ప్రతినెల ఉపాధ్యాయుల వేతనాలు ఒకటో తేదీన చెల్లించాలని డిమాండ్ చేసారు.

నిరసన కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎం.డి. షౌకత్ హుస్సేన్, జిల్లా కార్యదర్శులు టి.గంగరాజు, అబ్దుల్ హబీబ్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**గుంటూరు**

కౌన్సిలింగ్ విధానానికి తూట్లు పొడుస్తూ ప్రభుత్వం చేపట్టిన సిఫార్స్ బదిలీలను ఆపాలి అని, కౌన్సిలింగ్ ద్వారా బదిలీ అయిన టీచర్ల జీతాలు వెంటనే చెల్లించాలి అని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. 13.07.2023న డిఇఓ కార్యాలయం వద్ద నిరసన తెలియ చేసి డిఇఓ శైలజ గారికి జిల్లా కమిటీ పక్షాన వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర సహాధ్యక్షురాలు ఎ.ఎన్.కుసుమ కుమారి మాట్లాడుతూ బదిలీల కౌన్సిలింగ్ జరిగి 10 రోజులు కూడా కాకుండానే అక్రమ బదిలీలు జరపడం సిగ్గుచేటు అని అన్నారు. రాష్ట్ర ప్రచురణల కమిటీ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ ఉపా ధ్యాయులను చిన్న చిన్న కారణాలకి సస్పెండ్ చేసే విద్యాశాఖ కార్యదర్శి సమాధానం చెప్పాలి అన్నారు. ఉపాధ్యాయుల జీతాల చెల్లింపుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా సహాధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తక్షణమే జీతాల సమస్యలను పరిష్కరించాలి అని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సి.హెచ్.ఆదినారాయణ, ఎండీ.షకీలా బేగం, జి.వెంకటేశ్వరరావు, కె.రంగారావు, కె.ప్రభుజీ, కె.ప్రేమ్ కుమార్ తదితరులు మండల బాధ్యులు పాల్గొన్నారు.

**నెల్లూరు**

బదిలీ అయిన ఉపాధ్యాయుల జీతాల కొరకు యుటియఫ్ ఆధ్వర్యంలో నెల్లూరు కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. రాష్ట్రంలో ప్రభుత్వం ఉపాధ్యాయ బదిలీలు నిర్వహించి నెల దాటిపోతున్నా బదిలీ కాబడినటువంటి ఉపాధ్యాయులు జీతాలు చెల్లించుటకు తీసుకోవలసిన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈరోజు వేలాదిమంది ఉపాధ్యాయులు జీతాలకు నోచుకోక అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నటువంటి పరిస్థితి. ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయుల జీతాలు చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని అట్లాగే ప్రభుత్వ అక్రమ బదిలీలను రద్దు చేయాలని రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వరరావు కోరారు.

యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డీఈఓ కార్యాలయం వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి జిల్లా విద్యాశాఖ అధికారి గారికి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వి.వి.శేషులు, ప్రధాన కార్యదర్శి జి.వి. చలపతి శర్మ, జిల్లా కోశాధికారి ఎ. మురళీధర్ రావు, జిల్లా గౌరవాధ్యక్షులు కె. వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు కే.నాగిరెడ్డి, ఎస్ కే ఖాజావలి జి.దయాకర్, జిల్లా నాయకులు ఎస్.కె.జమీర్ అహమద్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన తెలియజేయడం జరిగింది.

**చిత్తూరు**

అక్రమ బదిలీలు వెంటనే నిలుపుదల చేయాలి, బదిలీలు, ప్రమోషన్స్ పొందిన ఉపాధ్యాయుల జీతభత్యాలు చెల్లించాలని కోరుతూ చిత్తూరు డీఈఓ కార్యాలయం వద్ద జూలై 13న నిరసన కార్యక్రమం జరిగింది.

సాధారణ బదిలీలు అనంతరం 500 సిఫారసు బదిలీలు చేయడం ద్వారా మొత్తం బదిలీల ప్రక్రియ అపహాస్యానికి గురి అయిందని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.సోమశేఖర్ నాయుడు, ప్రధాన కార్యదర్శి జీవి రమణ అన్నారు. జిల్లా సహ అధ్యక్షులు పి.ఆర్. మునిరత్నం, రెహానా బేగంలు మాట్లాడుతూ బదిలీలు జరిగి నెల రోజులు గడిచినా ఇంతవరకు ఉపాధ్యాయ క్యాడర్స్ స్ట్రెంత్ నిర్ధారించలేదని, జీతాలు సమస్య క్లియర్ కాలేదని వెంటనే సమస్య పరిష్కరించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు రెడ్డెప్ప నాయుడు, ఎన్ . మనిగండన్, ఎస్ పి బాషా, కత్తి శేఖర్, వెంకటేశ్వర రెడ్డి యాదవ్, వంశీ కృష్ణ, నాగరాజు , భాను ప్రకాష్, రాజేష్ కుమార్ వివిధ మండలాల నాయకులు పాల్గొనడం జరిగింది.

**అన్నమయ్య**

ప్రభుత్వ సిఫారసు పేరుతో చేస్తున్న అక్రమ బదిలీలు తక్షణమే నిలుపుదల చేయాలని, ఉపాధ్యాయుల జీత భత్యాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి.హరి ప్రసాద్ షేక్ జాబిర్ డిమాండ్ చేసారు.

యు.టి.యఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో డిఇఓ కార్యాలయం ఎదుట జరిగిన నిరసన కార్యక్రమం సందర్భంగా మాట్లాడారు. సాధారణ బదిలీలు ముగిసిన తరువాత వందలాది మందికి సిఫారసు బదిలీ చేసి కౌన్సిలింగ్ విధానాన్ని మంగళం పాడిన విధానం వ్యవస్థ ను బలహీన పరిచే చర్యగా అభివర్ణించారు. ఈ విధమైన ప్రభుత్వ సిఫారసు బదిలీలు చేపట్టడం వల్ల మొత్తం బదిలీల ప్రక్రియ అపహాస్యానికి గురైందన్నారు.

ఈ నేపథ్యంలో ప్రభుత్వ అక్రమ బదిలీలు వెంటనే నిలిపి వేయాలని, ఉపాధ్యాయుల జీత భత్యాలు చెల్లించేందుకు తగిన చర్యలు వెంటనే చేపట్టాలని కోరుతూ డిఇఓ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టామని, అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కారం చేయాలని, లేని పక్షంలో పాఠశాల విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బి చంద్రశేఖర్ జిల్లా సహాధ్యక్షురాలు కే హేమలత జిల్లా కార్యదర్శులు సుధాకర్ నాయుడు, ఎం రమణయ్య, అక్రమ భాష, ఎం.ఎస్.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ దిలీప్, సుబహాన్, హాఫీజుల్లా, డి.ఉమ శంకర్, కిఫాయతుల్లా ఎన్. శ్రీనివాసులు, రాజబాబు, దావుద్దీన్, రెడ్డి బసయ్య ,విజయ్ కుమార్, సురేంద్ర, చలపతి తదితరులు పాల్గొన్నారు.

**కడప**

సాధారణ బదిలీల అనంతరం బ్లాక్ చేసిన పోస్టులలో ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా అక్రమ బదిలీలు జరపడానికి తీవ్రంగా నిరసిస్తున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు తెలిపారు.

జూలై 13న జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట అక్రమ బదిలీలను ఆపాలని బదిలీ పొందిన ఉపాధ్యాయుల జీతాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.

ఇటీవల జరిగిన బదిలీలు పదోన్నతులలో వివిధ పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయుల క్యాడర్ స్ట్రెంత్ సమస్యల వల్ల జీతాలు చెల్లించడంలో తీవ్ర జాప్యం ఏర్పడుతున్నదని దీనిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షుడు రవికుమార్ రాష్ట్ర కౌన్సిలర్ రూత్ ఆరోగ్యమేరీ, మజ్జారి చెన్నకేశవులు, వీరనారాయణ, గోపీనాథ్, కిరణ్ కుమార్, డేవిడ్, అబ్దుల్ గనీ, జావిద్, శ్రీనివాసులు, కరిముల్లా, సుబ్బారావు, సిద్దయ్య, అనిల్ సునీల్ కుమార్, కిరణ్ కుమార్, వనమాల రాము, ఓబులేసు, గురు మోహన్, రాజశేఖర్, కత్తి రామాంజనేయులు సుబ్బారెడ్డి సూర్య కుమార్ గణేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు**

రాష్ట్ర సంఘం పిలుపు మేరకు జిల్లాలో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట జూలై 13న నిరసన కార్యక్రమం జరిగింది. అక్రమ బదిలీలు రద్దుచేయాలని, బదిలీలపై వెళ్ళిన ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించే చర్యలు చేట్టాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జె.ఎల్లప్ప, ప్రధానకార్యదర్శి ఎస్.ఎం. జయరాజు, జిల్లా సహాధ్యక్షులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం**

జూన్‌లో బదిలీలైన ఉపాధ్యాయులకు వెంటనే వేతనాలు చెల్లించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప డిమాండ్ చేసారు. ఉపాధ్యాయుల వేతనాల చెల్లింపు, అక్రమ బదిలీలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ ఆధ్వర్యంలో జూలై 13న డిఇఓ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు నిర్వహించి నెల రోజులవుతున్నా వారికి వేతనాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. రెండు రోజుల్లో వేతనాలు సమస్యలు పరిష్కరించక పోతే డిఇఓ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. బదిలీలు ముగిసిన తరువాత ఉమ్మడి జిల్లాలో 45మందిని దొడ్డిదారిలో ప్రభుత్వం బదిలీ చేసిందని, వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేసారు. జిల్లా ప్రధానకార్యదర్శి గోవిందరాజులు, రమణయ్య, నాగేంద్ర, సరళ, రామప్పచౌదరి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఆహ్వానం

పాఠశాలలో బోధన ఉపాధ్యాయుల ప్రథమ కర్తవ్యం. ఆ బోధన ఎంత సులువుగా ఉంటే విద్యార్థులు అంత తేలికగా అర్థం చేసుకో గలుగుతారు. అందువలన పాఠ్యాంశములలోని అంశాలను ఎంత సులువుగా బోధించవచ్చునో వివరిస్తూ వ్రాయగలిగే ఉపాధ్యాయులకు ఇదే మా ఆహ్వానం.

ఏదైనా ఒక పాఠ్యాంశాన్ని తీసుకొని (సబ్జెక్ట్ ఏదైనాసరే) దానిని సులభంగా విద్యార్థులకు ఎలా బోధించవచ్చునో చిత్రపటాలతో సహా వివరించండి. మీరు పంపే పాఠ్యాంశం రెండు పేజీలకు మించరాదు.

మీరు పంపే పాఠ్యాంశాలు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండిన పక్షంలో ఐక్యఉపాధ్యాయ పత్రికలో ప్రచురిస్తాం.

**మీరు పంపవలసిన చిరునామా : యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.**

మెయిల్ : ikyopadhyaya1975@gmail.com

# మణిపూర్ అమానవీయ సంఘటనలకు యుటియఫ్ నిరసనలు

**పార్వతీపురం**

మణిపూర్‌లో మహిళలపై అత్యాచారాలు చేయడాన్ని ఖండిస్తూ యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జూలై 25న నిరసన ర్యాలీ జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహనరావు మాట్లాడుతూ అదికారంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఈ సంఘటనలు జరిగాయన్నారు. రెండు కులాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ది పొందాలని అనుకుంటున్నారన్నారు. జిల్లా అధ్యక్షులు టి.రమేష్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో ఈ విషయమై మౌనం వహించడం సరి కాదన్నారు. జిల్లా సహధ్యక్షులు వి.జ్యోతి మాట్లాడుతూ ఈ ఆత్యాచారాలు దేహంపై జరిగేవి కావని, దేశం మీద జరిగేవని అన్నారు. ఈ సంఘటనలను దేశం యావత్తు ఖండించాలని అన్నారు. ర్యాలీ స్థానిక డిఇఒ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి మురళి, జిల్లా కార్యదర్శులు భాస్కరరావు, శ్రీనివాసరావు, వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

**విజయనగరం**

విజయనగరం జిల్లా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటియఫ్ ఆధ్వర్యంలో మణిపూర్ లో జరుగుతున్న దారుణ సంఘటనలను నిరసిస్తూ వర్షంలో తడుస్తూనే స్థానిక కలెక్టర్ ఆఫీస్ వద్ద జూలై 25న నిరసన కార్యక్రమం జరిగింది. సభ్య సమాజం తలదించుకునే ఈ సంఘటనలను అందరూ ఖండించాలని లౌకికతత్వం పెంపొందించే విదంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని యూటీఫ్ నాయకత్వం తెలియచేసింది.

ఈ కార్యక్రమంలో యూటీఫ్ జిల్లా అధ్యక్షులు జె. రమేష్ చంద్ర పట్నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి జె.ఏ.వి.ఆర్.కె. ఈశ్వరరావు, రాష్ట్ర యుటియఫ్ కౌన్సిలర్ కె.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు కె.ప్రసాదరావు, సిహెచ్ తిరుపతి నాయుడు, జి.రాజారావు, ఎన్.సత్యనారాయణ,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఏ.శంకర రావు జిల్లా కార్యవర్గ సభ్యురాలు జి. నిర్మల సి.పి.ఎస్. జిల్లా కన్వీనర్ పి. రాంప్రసాద్,మండలాల నాయకులు పాల్గొన్నారు.

**అనకాపల్లి**

మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లను వెంటనే అరికట్టాలని కోరుతూ జూలై 25న అనకాపల్లి నాలుగు రోడ్ల కూడలిలో ధర్నా చౌక్ వద్ద యుటియఫ్ మరియు సి.ఐ.టి.యు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయ్ మాట్లాడుతూ, గత మూడు నెలలుగా మణిపూర్ లో జరుగుతున్న అల్లర్లను వెంటనే అరికట్టాలని కోరారు.

మణిపూర్ లో నెలకొన్న గందరగోళ పరిస్థితులను అదుపు చేయడంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు దేశ ప్రధాని కూడా విఫలమయ్యారని విమర్శించారు. ఈ మారణహెూమం ఆపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రక్షణ శాఖ మంత్రి అమిత్ షా వైఖరి దేశానికి ప్రమాదం అన్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు వత్సవాయి శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఇది ముమ్మాటికి స్త్రీల పై జరుగుతున్న ధాష్టీకంగా ఈ పరిణామాలు వర్ణించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు జి.ఎస్. ప్రకాష్, ఆడిట్ మెంబర్ గేదెల శాంతి దేవి, మహిళా నాయకులు మామిడి అరుణ, సి.ఐ.టి.యు నాయకులు శంకరరావు, బాలకృష్ణ, గంటా శ్రీరాం, వి.శ్రీనివాసరావు, నాయన బాబు, అజయ్, ఐద్వా నాయకులు డి.వి. వరలక్ష్మి, ఉపాధ్యాయులు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**రంపచోడవరం**

మణిపూర్‌లో ఆదివాసీ మహిళలపై దాడులు చేయడం దారుణమని ఈ ఘటనపై ప్రధానమంత్రి, రాష్ట్రపతి వెంటనే చర్యలు తీసుకో వాలని యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు యాళ్ల విల్సన్‌బాబు డిమాండ్ చేసారు. మణిపూర్ మారణకాండ, మహిళలపై జరుగుతున్న అత్యా చారాలకు వ్యతిరేకిస్తూ యుటియఫ్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద ఉపా ధ్యాయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విల్సన్‌బాబు మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న దారుణాలు ఆలస్యంగా వెలుగులోకి రావడానికి కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్నారు. ఉపాధ్యాయులు సుక్కా సనాతన్‌బాబు, వెంగళరావు పాల్గొన్నారు.

**కాకినాడ**

కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం యుటియఫ్ మరియు సి.ఐ.టియు సంయుక్తంగా జూలై 25న యుటియఫ్ ఆఫీస్ నుండి ఆర్.టి.సి బస్ డిపో వరకూ యుటియఫ్ జిల్లా కార్యదర్శి యమ్.వి.సాయిరాం, సి.ఐ.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి యన్.సురేష్ ఇజ్రాయెల్ ఆధ్వర్యంలో “మణిపూర్ లో జరుగుతున్న హింసను నివారించాలని” భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యమ్.వి సాయిరాం మాట్లాడుతూ “మణిపూర్‌లో శాంతి భద్రతలు నెలకొల్పాలని” డిమాండ్ చేశారు.. కుటుంబ సంక్షేమ పథకం ఉపాధ్యక్షుడు పి.వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ” యావత్ ప్రపంచం మణిపూర్ లో మహిళల పై జరుగుతున్న హింసాత్మక సంఘటనలు పై నివ్వెరపోతోంది” అని ధ్వజమెత్తారు. సి.ఐ.టియు నాయకులు సురేష్ ఇజ్రాయెల్ మాట్లాడుతూ” మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని “ కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వరరావు, బాలాజీ, జేవివి నాయకులు వర్మ, అంగన్వాడీ, ఆశా నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కోనసీమ**

మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అమానవీయ ఘటనలపై ఎపిలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నిరసిస్తూ ప్రజా, విద్యార్థి, మహిళ, ఉపాధ్యాయ, రైతు సంఘాలు జూలై 25న నిరసన తెలిపాయి. మణిపూర్ బాధితులకు అండగా కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. మణిపూర్ మహిళలకు రక్షణ కల్పించాలని ప్రజా సంఘాల నాయకులు, యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచ సమాజమంతా తలదించుకునేలా మణిపూర్ లో దారుణమైన సంఘటనలు మతోన్మాదులు సృష్టిస్తున్నారని అన్నారు. మణిపూర్లో మతోన్మాదులు సృష్టిస్తున్న మారణకాండను అరికట్టాలని మణిపూర్ ప్రజలకు రక్షణ కల్పించాలని మణిపూర్ ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యుటియఫ్ సంఘం నాయకులు జ్యోతిబసు, శిరీష, శెట్టుబత్తుల తులసిరావు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ జ్యోతి బసు, జిల్లా అధ్యక్షులు పెంకె వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్ బి.మురళీ ముక్తేశ్వరావుకు వినతిపత్రం అందజేశారు.

**తూర్పుగోదావరి**

మణిపూర్‌లో అమానుష దాడులపై కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎ.అరుణ కుమారి డిమాండ్ చేసారు. మణిపూర్‌లో మారణకాండకు నిరసనగా యుటియఫ్ ఆధ్వర్యంలో కంబాలచెరువు పార్కువద్ద జూలై 26న మానవహారం చేపట్టారు. సమాఖ్య జిల్లా ప్రధానకార్యదర్శి ఎ.షరీఫ్, అధ్యక్షుడు పి.జయకర్ మాట్లాడుతూ గిరిజనులపై భయంకరమైన దాడులు జరిగినా, కేంద్రం సరైన రీతిలో స్పందించకపోవడం బాధాకరమన్నారు. సంఘ మహిళా అసోసియేట్ ఎం.విజయగౌరి మాట్లాడుతూ మణిపూర్ ఘటన మానవత్వానికి మాయని మచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సబ్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమణి, రాష్ట్ర కౌన్సిలర్లు కె.రాజేశ్వరి, సాకా అనిత, పార్వతి, కార్యవర్గ సభ్యులు చిలుకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి**

మణిపూర్‌లో మహిళలపై దాడులను వెంటనే అరికట్టాలని యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి డిమాండ్ చేసారు. భీమవరం పట్టణంలో జూలై 25న జరిగిన నిరసన ప్రదర్శనలో జిల్లా అధ్యక్షుడు పి.ఎస్.విజయరామరాజు పలువురు నాయకులు పాల్గొన్నారు. కొవ్వొత్తులతో యుటియఫ్ కార్యాలయం నుంచి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూడలి వరకు ప్రదర్శన నిర్వహించారు.

**ఏలూరు**

యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జూలై 25న మణిపూర్ లో జరిగిన దమనకాండ, హత్యలు, అకృత్యాల ను నిరసిస్తూ నిరసన ప్రదర్శన ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్‌నందు ప్రజా సంఘాలు, యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రకమం చేపట్టడం జరిగింది. మణిపూర్ జరిగిన దారుణమైన విషయాలను ప్రజాసంఘాలుగా వ్యతిరేకిస్తున్నామని, అక్కడ జరుగుతున్న అకృత్యాలను నిలుపుదల చేసి దోషులను కఠినంగా శిక్షించి అందరికీ సమన్యాయం చేసే లాగున ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి సుభాషిణి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముస్తఫాలీ ఆర్ రవికుమార్ జిల్లా సహాధ్యక్షులు వి కనకదుర్గ జిల్లా కోశాధికారి రంగమోహన్ రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు పీవీ, ప్రజా సంఘాలు నాయకులు విజయ లక్ష్మి కె.శ్రీనివాస్, జగన్నాధం, యుటియఫ్ జిల్లాకార్యదర్శులు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

**ఎన్.టి.ఆర్.**

మణిపూర్ లో మతంపేరిట మైనారిటీలపై జరుగుతున్న దాడులు నిలువరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వెంటనే మణిపూర్ అల్లర్లు ఆపాలని మహిళలపై అత్యాచారం చేసిన నిందితులను వెంటనే శిక్షించాలని

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు జూలై 25న యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్ కుమార్ మాట్లాడుతూ ప్రధాన నిందితుల్ని నేటికి అదుపులోకి తీసుకోక పోవడాన్ని తప్పుపట్టారు. వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రధాన కార్యదర్శి ఏ సుందరయ్య మాట్లాడుతూ భారతదేశం లౌకిక రాజ్యంగా అని ప్రస్తుత పాలకవర్గాల చర్యలు లౌకిక విధానానికి తిలోదకాలు ఇచ్చే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ దేశంలో మైనార్టీలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

జిల్లా అధ్యక్షుడు కే శ్రీనివాసరావు మాట్లాడుతూ మూడు నెలల నుండి ఇంత ఘోరాలు జరుగుతున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిమ్మకు నీరు ఎత్తినట్టు ఉండటాన్ని తప్పుపట్టారు.

ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే శ్రీనివాసరావు ఏ సుందరయ్య జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, కే.భగీరథి, జి కొండూరు మండల అధ్యక్షులు ఏ.భరత్, ఎం. జోగిరాజు, గంగాధర్ గారు, బి.రమేష్, సిటీ నాయకులు డి.పూర్ణ చంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

**ప్రకాశం**

మణిపూర్ లో మహిళల పై అత్యాచారాలు, హత్యలను ఖండిస్తూ జూలై 25న యుటియఫ్ జిల్లా కార్యాలయం, ఒంగోలు వద్ద కొవ్వొత్తుల నిరసన ప్రదర్శన జరిగింది. యుటియఫ్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి.రాజసులోచన, జిల్లా సహాధ్యక్షురాలు జి.ఉమా మహేశ్వరిలు మాట్లాడుతూ మణిపూర్ లో గత రెండున్నర నెలలుగా కుకీ తెగ పై జరుగుతున్న మారణకాండ గూర్చి తెలిసి ప్రపంచం నివ్వెరపోయిందన్నారు. మణిపూర్ ప్రజలు, జాతుల మధ్య విద్వేషపూరిత విభజనను, ఈ విధమైన దమనకాండను తక్షణమే నిలువరించేందుకు కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, మణిపూర్‌లో శాంతిని నెలకోల్పాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యస్.రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.వీరాంజనేయులు, మహిళా విభాగం నాయకులు పి.ఝున్సీలక్ష్మీబాయి, కె.పద్మ, మాలతి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

**తిరుపతి**

తిరుపతి జిల్లా పుత్తూరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద మణిపూర్ ఘటనలకు నిరసనగా జూలై 25న కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తున్న యూటీయఫ్ మరియు ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ నాయుడు, జిల్లా సహాధ్యక్షులు కందల శ్రీదేవి, జిల్లా సి.పి.ఎస్. కన్వీనర్ భాస్కర్, జిల్లా అకడమిక్ కన్వీనర్ సురేష్, సీనియర్ నాయకులు దాసరి మునెయ్య, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు గీతమ్మ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

**కడప**

ఈశాన్య రాష్ట్రం మణిపూర్లో జరుగుతున్న అల్లర్లు ప్రత్యేకించి మహిళలపై జరుగుతున్న మారణకాండను యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా ఖండించారు.

కడప ఆర్.టి.సి. బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జూలై 25న చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానకార్యదర్శి మహేష్ బాబు మాట్లాడుతూ ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని మణిపూర్ మారణకాండకు ముగింపు పలకాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు రవికుమార్ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్ సరస్వతి జెవివి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు మధుసూదన యుటిఎఫ్ నాయకులు మజ్జారి చెన్నకేశవులు చంద్రశేఖర్ వీరనారాయణ కిరణ్ కుమార్ కరిముల్లా బాబు జి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు**

"మణిపూర్"లో మహిళలపై జరుగుతున్న దారుణ, మారణకాండ నిరసనగా కర్నూలు కలెక్టరేట్ వద్ద జూలై 25న "క్రొవ్వొత్తులతో" నిరసన కార్యక్రకమం జరిగింది. ఈ కార్యక్రమమునకు యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జె.ఎల్లప్పగారు మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు జరపడం సభ్యసమాజానికి అవమానకరమన్నారు.రాష్ట్ర సహాధ్యక్షులు శ్రీ కె.సురేష్ కుమార్ గారు మాట్లాడుతూ ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం స్పందించి "ఇలాంటి చర్యలు" భవిష్యత్తులో జరగకుండా చూడాలన్నారు. నిందితులపై చర్యలు తీసుకోవా లన్నారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.ఎం.జయరాజు మాట్లాడుతూ ఈ ఆటవిక వికృత చేష్టలను ఆపాలన్నారు. జిల్లా సహాధ్యక్షులు రవికుమార్ "ప్రభుత్వమే ఈ ధారుణానికి భాధ్యత వహించాలని,ఈ మారణహోమాన్ని ఆపాలన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా నాయకులు నవీన్ పాటి,మారెప్ప,ఇబ్రహీమ్ గార్లు,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దుర్గా ప్రసాదు, ఎస్.ఎన్. ప్రసాదు, మద్దులేటి సారు, ఎం. మారెప్ప, హనుమంతు, మున్సిపల్ కార్పోరేషన్ ఉపాధ్యాయులు, సీనియర్ ఉపాధ్యాయురాలు రమాదేవి, యుటియఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

### పాఠశాల విద్యాశాఖలో ఖాళీ పోస్టులను డైరక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీకి ఉత్తర్వులు

**GOVERNMENT OF ANDBRA PRADESH**

**ABSTRACT**

PUBLIC SERVICES - Recruitment - Filling up of the vacant posts in School Education Department through Direct Recruitment - Permission to the Andhra Public Service Commission (APPSC) - Orders - Issued.

**FINANCE (HR.I-PLG & POLICY) DEPARTMENT**

**G.Ms.No.86 Dt.10.07.2023**

l. e-filcNo. ESEOL-SCDNOCSE/ 887/ 202L-SER-l, (ComputerNo.1494514)

***

**ORDER:**

In the reference first read above, the School Educacion Department has eferred the proposal to accord permission for filling up of (38) vacant posts of Deputy Educational Officer / Gr.I Gazetted Headmaster earmarked for Diret Recruitment quota through Andhra Pradesh Public Service Commission by stating during the review meeting with the School Education Department the Hon'ble Chief Minister has issued instructions for filling up ot the posts of Depurty Educational Officer / Gr.I Gazetted Headmaster for strengthening of the Academics and Academis Monitoring immediately.

2. Accordingly, after careful examination, Government hereby accord permission to fill up the (38) vacant posts of Deputy Educational Officer / Gr.I Gazetted Headmaster under Direct Recruitment quota through APPSC.
3. The Secretariat Administrative Department and the Head of the Department shall take necessary action to furnish the comprehensive details of the said vacant post authorised in this order including the roaster points and qualifications etc., to the APPSC immediately.
4. A copy of this order is available at http://apegazette.cgg.gov.in.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

***

**CHIRANJIV CHOUDHARY**

PRINCIPAL SECRETARY TO GOVERNMENT (HR)

***

### 12వ పే రివిజన్ కమీషన్ నియామక ఉత్తర్వులు

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Appointment of 12th Pay. Revision Commission - Orders - Issued.

**GENERAL ADMINISTRATION (SC.A) DEPARTMENT**

**G.O.Ms.No. 68 Dated: 12-07-2023**

From the Finance (PC.I) Department e-file bearing No. FIN0lHR0PCTA/ 33/2023-PC-TA, dated: 30.06.2023 ..

***

**ORD ER:**

The Pay Scals of the State Government employees were revised. with effect from 01.07.2018 with monetary benefit from 01.04.2020.

2. In the reference ist read above, the Finance Department have submitted proposals for constitution of 12th Pay Revision Commission for the State Government employees. Government after careful consideration, has decided to constitute the 12th Pay Revision Commission for the State Government employees.
3. Accordingly, Government hereby constitute the. 12th Pay Revision Commission and hereby appoint Dr. Manmohan Singh, IAS (1985) (Retired) as Pay Revision Commissioner. The terms and conditions of appointment of Pay Revision Commissioner will be issued separately.
4. The terms of reference· of the Commission shall be as follows:

i. To evolve the principles which may govern the structure of emoluments and the conditions of service of various categories of employees of the State Government, Local Bodies and Aided Institutions, Non-teaching staff of the Universities including Acharya N.G. Ranga Agricultural University, Jawaharlal Nehru Technological University, Work charged employees and full-time contingent employees, which have a financial bearing, taking into account the total packet of benefits available to them and suggest changes therein which may be desirable and feasible;

(a) The Commission however shall, not deal with the teaching staff in Government Colleges and Government Aided Private Colleges drawing UGC/AICTE and ICAR scales. The Commission shall also not deal with the officers of A.P. State Higher Judicial Service and A.P. State Judicial Service who are drawing Pay. Scales as recommended by the Second National Judicial Pay Commission.

ii. To examine as to what extent the existing DA_ may be merged in pay and, to evolve consequent new set of pay scales merging DA therein and to suggest the mode of fixation of pay in the Revised Pay Scales.

iii. To study the Automatic Advancement Scheme as modified from time to time keeping in view the anomalies that have arisen during the implementation of the said scheme and also to examine whether the said scheme should continue in its present form and to make the recommendations in this regard.

iv. To examine the need for various Special Pays, Compensatory and various other Allowances and other perquisites in cash or kind now allowed and to make recommendations regarding their continuance or otherwise and if continuance is recommended, the modifications, if any are deemed, desirable with regard to their rates, terms and other - conditions which should govern them in future.

v. To examine and review the existing pension structure for pensioners, and make recommendations which may be desirable and feasible.

vi. To *evolve* principles / norms / criteria / guidelines for making any category of post as gazetted and *give* suggestions in respect of the _ categories of posts proposed either by Associations / administrative departments for making certain categories of posts as gazetted.

vii. Review of the existing human resources of all departments in tune with the contemporary requirements including contract/ outsourcing personnel particularly in the context of State bifurcation.

viii. To *give* its recommendations on any other matter referred to it by the State Government during the tenure of its office.

ix. In formulating its recommendations, the Commission may take into account the overall financial position of the State.

5. The Pay Revision Commission may lay down its own procedure for receiving representations, examining witnesses and calling for information. The Departments of Secretariat and Heads of Departments shall furnish all necessary information as and when required by the Pay Revision Commission and extend such co-operation and assistance as may be required by him.

6. The Pay Revision Commission may ordinarily function from Velagapudi, but may tour within or outside, the State, if necessary.

7. The Pay Revision·commission will submit its report to the Government within a period of one year from the date of assumption of charge of the Pay Revision commissioner.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**Dr. K.S. JAWAHAR REDDY**

CHIEF SECRETARY TO GOVERNMENT

***

## కోవిడ్-19లో మరణించిన ఉద్యోగుల ఆధారితులకు కారుణ్య నియామకాల ఉత్తర్వుల

## GOVERNMENT OF ANDHRA PRADESH

## ABSTRACT

GAD-Special dispensation for providing compassionate employment to the eligible dependents of deceased Government employees who succumbed to Covid-19 while in harness, in the Village and ward Secretariats- 0rders issued.

**GENERAL ADMINISTRATION (SER.A) DEPARTMENT**

**G.0.Rt.No.1473 Dated.26.07.2023.**

**Read the following**

1. G.0.Ms.No.687, G.A.(Ser.A) Dept., Dated: 3d October, 1977.
2. Memo.No.618/Ser.A/78-11, G.A.D., dt. 17th December, 1979.
3. Memo.No.1083/Ser.A/80-11, G.A.(Ser.A) Deptt, dt. 1st August, 1980.
4. Memo No.1879/Ser.A/80-1, General Administration (Ser.A) Dept., Dt.1st December, 1980.
5. Cir Memo No.1512950/Ser.A/2021, Dt.21.10.2021.
6. U.O. Note No.1249673/PC-TA/2020-3, Dt.09.01.2022.
7. G0.Rt. No.91, G.A.(Ser.A) Dept., Dt.18.01.2022.
8. From the Addl. Secretary to CM Note dt.25.8.2021 together with the representation of the JAC of employees, Teachers, Workers and Retired employees Association, A.P. addressed to Hon'ble C.M., Govt., of A.P. dt.25.08.2021.

***

**ORDER:**

In the G.0. first read above permanent relief to the deserving bereaved members of the family of the deceased Government servant has been provided by appointing the spouse of a deceased Government or the dependent children of the deceased Government servant who died in harness, as a social security measure without reference to Employment Exchange. Such appointments should be to the categories of posts whose pay is equal to or less than that of L.D.C., subject to fulfilling certain conditions mentioned therein. In the memo second read above, certain clarifications were issued regarding the eligibility of the candidates who apply for appointment under this Social Security Scheme. In the Memo third read above, it has been made clear that request for compassionate appointments in cases which violate the conditions stipulated in the scheme should not be entertained, as indiscriminate compassionate appointments in the cases of the dependants of the deceased Government servants who die in harness will deprive other equally

deserving poor families in securing jobs. In the Memo fourth read above, instructions were issued to consider the dependents of the deceased Government Servants for appointment in the office in which the deceased was working or in any other office under the administrative control of that Department, if there is no vacancy in the former.

2. In the reference 5th read above, instructions were issued to provide compassionate appointment to the kith and kin of those who have succumbed to COVID- 19 in the first instance and to complete the exercise before 30-11-2021.

3. Further, in the G.0. 7th read above, orders were issued that the eligible dependents of Government employees who were front line workers and who expired due to Covid-19 while in harness, shall be provided Compassionate appointment in the available vacancies in the Village and Ward Secretariats to fulfilling the other conditions of subject Compassionate appointment.

4. In the reference 8th read above, JAC of employees, Teachers, Workers and stated that several Retired Employees Associations, A.P has GOvernment employees including the front line warriors expired during tne 1 and 2 wave of Covid-19 across the State but due to non availability of roster points/vacancies, several applications were kept pending by the Collectors. The Association has requested the Government to issue necessary instructions to the Collectors/concerned Officers to provide compassionate appointment to the eligible kith and kin of the deceased Government employee who succumbed to Covid -19 immediately. If Sufficient vacancies roster points are available, then to create equal number of supernumerary posts (more than 5 also in each district duly relaxing relevant government orders as a one-time measure and also to conduct one special drive to clear all pending applications for appointment on compassionate grounds.

5. Government have obtained the following information regarding number of employees died due to Covid -19, number of requests received, number of compassionate appointments provided, number of pending cases and also ineligible cases:

| Information received from | Total Deaths | Total Applied | Appointm ents provided | Pending applications | Ineligible/ ex-gratia/ not interested |
|---|---|---|---|---|---|
| Departments | 1944 | 1818 | 1007 | 728 | 83 |
| District Collectors | 330 | 301 | 193 | 108 | 0 |
| Universities | 83 | 76 | 55 | 9 | 12 |
| Corporations & Societies | 560 | 549 | 233 | 304 | 12 |
| **Grand Total** | **2917** | **2744** | **1488** | **1149** | **107** |

6. In this regard Government consider that, various flagship programmes are being implemented in the State and observed that a large number of vacancies are available in Village and Ward Secretariats. Further vacancies of VROs, Panchayath Secretaries, Welfare Assistants are also existing. In order to effective implementation of the programmes, there is a need to fill up the vacancies in various categories of Posts in the Village and Ward Secretariats. It is observed that, some of the dependents of the deceased are possessing qualifications of General Degree and professional qualifications like B. Tech, Nursing etc., and they can be accommodated in the suitable posts with those qualifications.

7. Government, therefore consider that a special drive shall be undertaken in the State to clear all the pending applications for compassionate appointments to the eligible dependents of Government employees who succumbed to Covid-19 and consider them to appoint in the vacancies of Village and Ward Secretariats as a one time measure.

8. Speciaol veCrnhimef ent after careful examination of the matter hereby direct ai ecretaries, Secretaries, Principal Secretaries, Secretaries HoDs and the District Collectors/ Competent Autnortiesd e compassionate applications pending as on date of the eligible dependents Edsed Government employees who succumbed to Covid-19 while in Shail be processed and issue appointment orders on compassionate grounds and post them as per their qualification in the existing vacane vdous posts of Village and Ward Secretariats, as a one time measure and subject to the following conditions:-

i. All the existing conditions stipulated in various G.Os, Memos in respect orage, education qualification and time limit for submission application by the Spouse/ dependents and minor children shall be of followed.

ii. All the compassionate appointments shall be in vacancies of various categories of posts in Village/Ward Secretariats.

iii. To extent possible Rule of Reservation, roster points shall be followed to fill up the vacancies. If Roster points are not matched with the Community of the applicant, the vacancies may be filled irrespective of Roster Points and equal number of such roster points shall be kept apart and filled in future with concerned category in relaxation of existing orders.

iv. The candidates who are having qualification of education and technical qualification may be considered to appoint in the relevant post for which the said qualification is prescribed.

v. The appointment orders once issued shal be final and the candidate shall join the post within 30 days from the date of issue/receipt of order by the candidate. If the candidate declined the post or not joined within the said time for which he/she has been appointed will be considered that it shall be treated that there are no compelling reasons of poverty for the applicant and the appointment order issued to him/her on compassionate grounds stands cancelled and no further claim of the applicant shall be entertained in future.

9. The details of posts in Village and Ward Secretariat vacancies, qualifications are specified in the Annexure-I to this order.

10. In respect of Corporation/Cooperative Undertakings/ Local Bodies Society/Public Sector (i.e. Municipalities, Municipal Corporations, Zilla Parishads, Mandal Paraja Parishads, Gram Panchayats) who have adopted the scheme of compassionate appointments, they are informed that the dependents are not eligible for compassionate appointment in the Government Departments and they have to be appointed only in their respective Office/organization as per their rules. They shall take necessary action accordingly during the special drive

11. The concerned Secretaries of the Secretariat Departments shall issue necessary instructions accordingly to the Corporation/Cooperative Society/Public Sector Under takings / Local Bodies (i.e. Municipalities, Municipal Corporations, Zilla Parishads, Mandal Paraja Parishads, Gram Panchayats).

12. The following time lines shall be followed:

| | | |
|---|---|---|
| (i) Scrutiny of application | : | 17.08.2023 |
| (ii) Issue of appointment orders | : | 24.08.2023 |
| (iii)Submission of compliance report to Govt. in the format at Annexure-II | : | 30.09.2023 |

13. All the Special Chief Secretaries, Principal Secretaries, Secretaries, E secretaries, HoDs and the District Collectors/ Competent Authorities snall tdk further action in the matter accordingly.

14. This Order is available in online and can be accessed at https://apegazette.cgg.gov.in.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**DR. K.S.JAWAHAR REDDY**

CHIEF SECRETARY To GOVERNMENT

***

## మున్సిపల్ ఉపాధ్యాయుల జీతాల చెల్లింపు సమస్యల పరిష్కారం కోరుతూ ట్రజరీ డైరక్టరుకు లేఖ

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**SCHOOL EDUCATION DEPARTMENT**

**From**

S. Suresh Kumar, I.A.S.,
Commissioner of School Education,
"B" Block, Anjaneya Towers,
Ibrahimpatnam, Vijayawada,
Andhra Pradesh.

**To**

The Director of Treasuries and Accounts,
1st Floor, Nidhi Bhavan,
Behind APIIC Building, IT Park,
Mangalagiri, Guntur, A.P.-522503.

**Lr.Rc.No.ESE02-13/26/2022-EST (3) 7-CSE, Dt.12.07.2023**

Sir,

**Sub :** School Education – Entrustment of supervision and administrative responsibilities of the municipal schools including service matters of municipal teachers to the School Education Department - Request to resolve certain issues for drawing and disbursing the salaries of municipal teachers through the School Education Department - Reg.

**Ref:** 1. G.O.Ms.No.84, MA & UD (D1) Dept., Dt: 24.06.2022.
2. This office Proceedings Rc.No.ESE02-13/26/2022-EST 3-CSE, Dated: 25.06.2022.
3. Your Lr.No:Fin02-18067/3/2022-H SEC-DTA, Dated: 26.08.2022 addressed to the C&DMA, A.P.

4. This office Memo No.13/26/2022-EST 3-CSE-Part(1), Dated: 02.09.2022, 19.09.2022 and 30.09.2022.
5. G.O.Ms.No.180, S.E. (Ser.I) Dept., Dt: 18.11.2022.
6. G.O.Ms.No.182, MA & UD (D1) Dept., Dt: 29.11.2022.
7. This office Letter Rc.No.13/26/2022-EST (3) 7-CSE, Dated: 03.12.2022.
8. This office Letter Rc.No.13/26/2022-EST (3) 7-CSE, Dated: 24.12.2022.
9. Your Lr.No:Fin02-18067/3/2022-H SEC-DTA, Dated: 21.02.2023.
10. This office Letter Rc.No.13/26/2022-EST (3) 7-CSE, Dated: 23.02.2023.
11. This office Letter Rc.No.13/26/2022-EST (3) 7-CSE, Dated: 19.05.2023.
12. Your Lr.No: FIN02-18067/3/2022-H SEC-DTA-Part(1), dated.30.06.2023.

****

In response to the letter in the reference 12th cited, I wish to inform you that the position Id for the post of School Assistant (PS) has not yet been allotted to the DDO of GDET Municipal High School, Patamata, Vijayawada, for shifting the position regarding issue mentioned earlier at Sl.No.31. Further, it is informed that currently, DDOs do not have access to update the cadre strength in the DoPP within the School Education Department across the state.

Further, I am to inform you that the District Educational Officer, Nandyal, has submitted the revised cadre strength of teachers working in Municipal High Schools in Nandyal Municipality. It has been reported that there was an issue in submitting the salary bills for fve (05) teachers working in Municipal High Schools in Nandyal Municipality due to discrepancies in the cadre strength.

I, therefore, herewith enclose the issue-wise details that have arisen for drawing and disbursing the salaries of Municipal Teachers through the School Education Department along with revised School-wise Municipal Teachers Cadre Strength and revised details of mapping of Municipal PS & UP Schools (Institution-wise & DDO wise). I request you to issue necessary instructions to the relevant authorities to promptly resolve these issues and ensure expeditious disbursement of salaries for concerned municipal teachers form the month of April, 2023 onwards.

**Encl:** As above.

Yours faithfully,
**Muvva Ramalingam**
for Commissioner of School Education.

***

## అప్‌గ్రేడెడ్ హైస్కూళ్ళకు డిడిఓ కోడ్స్ కేటాయింపుకు సూచనల ఉత్తర్వులు

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**SCHOOL EDUCATION DEPARTMENT**
**Memo.No.32022/6/202 3-(ACCOUNTS)- Est.III-CSE-2**
**Dt: 17/07/2023**

**Sub: School Education - Est.Ill** - Request for creation of New DDO codes - o the newly upgraded High Schools in the State and to map the Highschools to nearby Manda I Educational Officers where the Headmaster post was withdrawn due to less enrollment -Certain instructions issued.

**Ref:** 1. G.O Ms.No. 117, SE Dept dated: 10.06.2022.
2. G.O Ms.No. 128, SE Deptdated: 13.07.2022.
3. G.O Ms.No. 47, SE Dept dated: 22.05.2023.

***

The attention of all the District Educational Officers in the State are invited to the references read above and they are informed that Government have issued instructions for mapping of Primary and Upper primary schools with High schools and for re-apportionment of teaching staff under various managements viz., Government, Zilla Parishad/ Mandal Praja Parishad Schools.

Accordingly, as per the G.O Ms.No. 117, dated: 10.06.2022 & G.O Ms.No. 128, dated: 13.07.2022 all the District Educational Officers in the State has completed re-apportionment and allotted new Headmaster post to certain schools where the enrollment has been increased and for few schools withdrawn Headmaster post where the enrollment has been decreased.

Further, the Government have issued orders for regularization of transfers for ensuring the subject teachers in the Pre-High School, High Schools & High School Plus. Accordingly, all the District Educational Officers in the State have completed the Teacher transfers as per instructions issued by this office duly shifting the identified surplus posts to needy schools.

In view of the above, all the District Educational Officers are requested to approach the concerned DTO for creation of new DDO codes to the newly upgraded High schools and further to map the High school posts to concerned Mandal Educational Officers where the Headmaster post was withdrawn due to less enrollment as per the earlier process.

**Muvva Ramalingam,**
**Joint Director (Services)**

***

# మణిపూర్ సంఘటనపై నిరసనలు




పార్వతీపురం




విశాఖపట్నం



అనకాపల్లి




ఎ.ఎస్.ఆర్. - రంపచోడవరం




కాకినాడ




కోనసీమ




తూర్పుగోదావరి




పశ్చిమగోదావరి




ఏలూరు




ఎన్.టి.ఆర్. విజయవాడ




ప్రకాశం



బాపట్ల




తిరుపతి




కడప




కర్నూలు

RNI : APMUL00457 VOL - 4 ISSUE - 08 KRISHNA/VIJAYAWADA PAGES - 36 Date of Pub: 06/08/2023 Date of Posting : 11,12/08/2023 Licence No.D/VJ/159/2021-23



విప్లవ కవి గద్దర్ (గుమ్మడి విఠల్‌రావు) 1949లో తూప్రాన్‌లో జన్మించారు. నిజామాబాద్, హైదరాబాద్‌లో విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆయన 1975లో కెనరా బ్యాంకులో ఉద్యోగం చేశారు. ఆయనకు భార్య , ముగ్గురు పిల్లలు ఉన్నారు. గతకొంతకాలంగా గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న గద్దర్‌కు ఈ నెల 3న వైద్యులు ఓపెన్ హార్ట్ సర్జరీ చేశారు. అనంతరం పోస్ట్ సర్జరీ సమస్యలతోపాటు ఊపిరితిత్తులు, యురినరీ ఇన్‌ఫెక్షన్‌తో గద్దర్ ఆరోగ్యం మరింత క్షీణించి ఆగష్టు 6వ తేదీన మూడు గంటలకు తుదిశ్వాస విడిచారు.

జన నాట్యమండలి వ్యవస్థాపకుల్లో గద్దర్ ప్రముఖులు. గద్దర్ తన పాటలు, కళారూపాల ద్వారా అట్టడుగు వర్గాలకు చెందిన గ్రామీణ ప్రాంత పేదలను భూస్వాములు, పెత్తందార్ల దోపిడీకి వ్యతిరేకంగా సమీకరించారు. ప్రజాసమస్యలపై పోరాడడమే కాకుండా తనదైన పాటలతో అందరినీ ఉత్తేజ పరిచేవారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో ఉద్యమానికి ఊపు తెచ్చారు. 1987లో కారంచేడు దళితుల హత్యలపై పోరాడారు. నకిలీ ఎన్‌కౌంటర్లను తీవ్రంగా వ్యతిరేకించారు.

"మా భూమి" చిత్రంలో 'బండెనక బండి గట్టి ... '; "ఒరేయ్ రిక్షా' చిత్రంలో 'నీ పాదం మీద పుట్టుమచ్చనై చెల్లెమ్మా...' సహా పలు సినిమాలకు పాటలు వ్రాసారు. తన పాటకు ప్రభుత్వం నంది అవార్డు ప్రకటించినా తిరస్కరించారు. గద్దర్ మృతితో ఒక విప్లవ గళం మూగబోయింది. జీవిత కాలం ప్రజల కోసమే పరితపించిన విప్లవకారుడు. ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు. గద్దర్ మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ జోహార్లు అర్పిస్తున్నది.



నివాళులర్పిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు

TO

____________________

____________________

____________________